

నేటి దినపత్రిక

# సూర్య

మంగళవారం
6 ఫిబ్రవరి 2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల


# మీ గెలుపు మా బాధ్యత

అత్యధిక మెజార్టీతో దామచర్లను గెలిపించుకుంటాం

46వ డివిజన్‌లో 100 మందికిపైగా వైసీపి, లోక్‌సత్తా పార్టీ నాయకులు, యువత టిడిపి తీర్థం

4వ డివిజన్‌లో 50 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం పలికిన దామచర్ల జనార్ధన్



**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** మీ గెలుపు మా బాధ్యత, వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో దామచర్లను గెలిపించు కుంటా మని పార్టీ క్యాడర్ భరోసాను ఇస్తుంది. ఎన్నికల సమీపిస్తున్న వేళ టిడిపిలోకి వలసలు పెరుగు తున్నాయి. ఈ క్రమంలో 46వ డివిజన్‌లో సుమారు 100 మందికిపైగా వైసీపి, లోక్ సత్తా పార్టీ నాయకులు, యువత టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఒంగోలులోని పార్టీ కార్యాల యంలో పార్టీ కండువా కప్పి దామచర్ల సాదరంగా వారిని ఆహ్వానం పలికారు. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు ఎమ్మెల్యేగా మా వంతు గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఒంగోలు అభివృద్ధి కోసం మీరంతా పార్టీ లోకి రావడం చాలా సంతోషకరం అని వారికి తెలిపారు. కాంద్ర మల్లికార్జున ఆధ్వర్యంలో చేరిన వారిలో

మిగతా 3లో...




# కనిగిరి కొండపై తెలుగుదేశం జెండా ఎగరేస్తాం

విస్తృతస్థాయి సమావేశంలో ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**వెలిగండ్ల, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని ఎవరు అపోహలకు గురిగావద్దని టిడిపి కనిగిరి నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమ వారం మండలంలోని తెలుగుదేశం కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన కార్యకర్తలను ప్రత్యేక గుర్తింపు ఉంటుందని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు ప్రతి నాయకుడు కార్యకర్త అనుసరించాలని కనిగిరి నియో జకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాదని ఇక్కడ ప్రజలు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోకుండా నిమ్స్ అభివృద్ధి చేస్తామని అంతేకాకుండా వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందించి వారి అభివృద్ధికి దోహదం చేసే విధంగా కృషి చేస్తానని అంతేకాక నిరుద్యోగులు ఉపాధి కోసం ఫార్మ కంపెనీ చంద్రబాబు ఇక్కడే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రైల్వే లైను పోర్టులో అనుసంధానం ఇక్కడ నుండి జరుగుతుందన్నారు. పార్టీ అధికారంలోకి రాగానే కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు ఉంటాయని ఎవరు అధైర్య పడవద్దు అని 2019లో గెలిచిన వైఎస్ఆర్ పార్టీ సర్పంచ్ ఎంపీటీసీ పదవులకు నామినేషన్లు జరిగాయని

మిగతా 3లో...



ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు

12లో

# మంత్రిగారు ఇదేం విడ్డూరం : రాపూరి కోటేశ్వరమ్మ



**పొన్నలూరు, మేజర్‌న్యూస్:** చేయాలి చెల్లి పెళ్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లు ఉంది వైసీపీ నేతల వ్యవహారం అని ఎస్టీ సెల్ ఒంగోలు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి రాపూరి కోటేశ్వ రమ్మ అన్నారు. సోమవారం నాగిరెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ వైసీపీ చేరే వారు లేక స్వంత పార్టీ వాళ్లకే కండువాలు కప్పి పార్టీలో చేరుతున్నట్లు ప్రచారం చేసుకోవడం విడ్డురంగా ఉందన్నారు. మొన్న పాకల, సింగరా యకొండ గ్రామాల్లో కూడా వైసీపీ పార్టీ వాళ్లకే కండువాలు కప్పిన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో అశోక్ బాబు ఇంచార్జిగా ఉన్న సమ యంలో చేరిన 4 కుటుంబాల వారికే మళ్ళీ కండువాలు కప్పి 13 కుటుంబాలు చేరినట్లు ప్రచారం చేసుకోవడం వింతగా ఉందన్నారు. మండలంలో కొంతమంది వైసీపీ నాయకులు తమ సంఘాన్ని దెబ్బతీయలన్న దురుదేశ్యంతో కులాల మధ్య చిచ్చు పెట్టినంత మాత్రాన ఏమి ఒరగదు అన్నారు. నాగిరెడ్డిపాలెం గడ్డ తెలుగు దేశం అడ్డా అని 2024 ఎన్నికల్లో నిరూపిస్తామ న్నారు. యువనాయకులు దామచర్ల సత్య గారి ఆధ్వర్యంలో కొండపి ఎమ్మెల్యే స్వామిగారిని మూడో సారి గెలిపించి అసెంబ్లీకి పంపు తామన్నారు. మంత్రిగా ఉండి కూడా ఇలాంటి చౌకబారు పనులు చేస్తుంటే ఏవగింపుగా వుంటుందన్నారు. నియో జకవర్గంలో వైసీపీ నాయకులు చేస్తున్న పార్టీ చేరికల హడావుడి చూసి ప్రజలు నవ్వు కుంటున్నారని తెలిపారు.






తెలుగుదేశంపార్టీలో వలసల పర్వం కొనసాగుతోంది. ఈ సందర్భంగా వెలిగండ్ల మండలం వైసీపీ మాజీ మండల కన్వీనర్, వెలిగండ్ల ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి, గోకులం సర్పంచ్ సుబ్బరతమ్మ, మరో 100 కుటుంబాలు వైసిపి వీడి టీడీపీలో చేరారు. అనంతరం జిల్లెళ్ళపాడులో టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ చేపట్టారు. టీడీపీ కండువా వేసి వారిని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.
- ఒంగోలు, మేజర్‌న్యూస్

## కర్లపాలెం తహశీల్దార్ గా నిర్మలానంద బాబా



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం తసీల్దార్ గా నిర్మలా నంద బాబా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు రూరల్ నుంచి ఎన్నికల బదిలీలలో భాగంగా కర్లపాలెం వచ్చారు.ఇక్కడ పనిచేస్తున్న కేశవ నారాయణ బదిలీ పై చీరాల డి ఏ ఓ గా వెళ్లనున్నారు.తసీల్దార్ నిర్మలానంద బాబాను డిటి సలీమా, ఆర్ ఐ శ్రీనివాసరావు, వి ఆర్ ఓ లు రమేష్ రెడ్డి, శివనాగరాజు, శివారెడ్డి, యస్వంతి ,సుకన్య ,నాగేశ్వరరావు తదితరులు కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెరుగైన వసతులకై మహాప్రస్థానానికి విరాళం ఇచ్చిన హరిబాబు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం చెరువు జమ్ముల పాలెం గ్రామం లోని మహా ప్రస్థానం కమిటీ అధ్యక్షులు పంగులూరి గోపాలరావు, సభ్యులు మెట్ల కోటేశ్వరరావు కు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాపట్ల శాఖ కోశాధికారి, ఎన్ టి ఆర్ క్లబ్ మెంబర్ వంకా యల పాటి హరిబాబు (కంకటపాలెం గ్రామ వాసి , బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ఉద్యోగి) 10,116 రూపాయల చెక్ ను అందచేశారు . భవిష్యత్ లో కూడా ప్రజలకు ఉప యోగపడే కార్యక్రమాలకు నా వంతుగా ఆర్థికం గా చేయూత అందించడానికి ఎల్ల వేళలా సిద్ధమని వంకాయలపాటి హరిబాబు అన్నారు.

## కర్లపాలెం సబ్ ఇన్స్పెక్టర్ గా జనార్ధన్



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా జనార్ధన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈపురుపాలెంలో పని చేస్తూ బదిలీలో భాగంగా కర్లపాలెం వచ్చారు.కర్లపాలెం ఎస్ఐ గా పని చేస్తున్న శివయ్య బాపట్ల వి ఆర్ కు బదిలీ అయ్యారు. ఎస్ ఐ బాధ్యతలు చేపట్టిన జనార్దన్ కు ఏ ఎస్ ఐ సాంబశివరావు ,సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్టీయూ బాపట్ల జిల్లా ఆర్థిక కార్యదర్శిగా బొంతా వెంకటేశ్వర్లు ఎన్నిక



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల ఎన్జీవోస్ హొమ్ లో ఎస్టియూ బాపట్ల జిల్లా 77వ వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఎస్టి యూ బాపట్ల జిల్లా నూతన కార్య వర్గం ఎన్నిక నిర్వహిం చారు. జిల్లా ఆర్థిక కార్యదర్శిగా కర్లపాలెం మం డలం, పెద మార్పువారి పాలెం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బొంతా వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎస్టీయూ కర్లపాలెం మండల అధ్యక్షులు వై. గుడేరంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్టీయూ బాపట్ల జిల్లా ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికైన బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కర్లపాలెం మండలంలో STU ఉపాధ్యాయ సంఘాన్ని స్థాపించి గత 18 సంవత్సరాలుగా మండలంలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ సంఘ అభివృద్ధి కోసం కృషి చేశానన్నారు. ప్రభుత్వం వెంటనే సీపీస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునరు ద్ధరించాలని, ఉద్యోగులకు ఐ ఆర్ 25% ప్రకటిం చాలని,117జీ.ఓ ను రద్దుచేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ కర్లపాలెం మండల ప్రధాన కార్యదర్శి ఓ. శ్రీనివాసరావు, ఆర్థిక కార్యదర్శి బి. సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పి. రామారావు, వై. తిరుపతయ్య, బి. శ్రీనివాసరావు, ఏ. సంగీతబాబు, ఎన్.బి. సుభానీ, పి.వెంకటరావు, పి. పరిశుద్ధరావు, డి. ఆదినారాయణ, టి. కొండలరావు, కె. బుజ్జిబాబు, ఎస్. ఏసుదాసు,బి. నాగరాజు, ఎస్.కె.రహంతుల్లా, ఎన్. శ్రీనివాసరావు, వి. శ్రీనివాసరావు, కె. దుర్గాప్రసాద్, చిమట ఇమ్మానుయేలు తదితరులు పాల్గొన్నారు.

# స్పందనలో వచ్చే అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన కార్యక్రమం బాపట్ల జిల్లా కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలను కలెక్టర్ కు సమర్పించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం ఈనెల 9వ తేదీన ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా రూపొందించిన గోడ పత్రికలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. స్పందనలో వచ్చే అర్జీలు గడువులో గా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి లో వస్తున్న అర్జీలు సక్రమంగా పరిష్కరించకపోవ డంతోనే పునరావృతం అవుతున్నాయన్నారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలు గడువులోగా పరిష్కరించా లన్నారు. ప్రజల్లో విశ్వసనీయత కల్పించాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖలో మూడు అర్జీలు పునరావృతం కాగా, ఆర్ డి ఓ ల వద్ద రెండు చొప్పున పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. సర్వే ల్యాండ్స్ రికార్డు వద్ద మూడు, విద్యుత్



శాఖలో రెండు, ఇలా వివిధ శాఖల్లో మరికొన్ని పునరావృతమైనవి పెండింగ్ లో ఉండడంపై సమీక్షించారు. అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ సమర్థంగా పనిచేయాలన్నారు. గ్రామ దర్శిని కార్యక్రమంలో భాగంగా ఈనెల 9వ తేదీన అన్ని గ్రామాలలో జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశించారు. నిర్దేశించిన అంశాలకు సంబంధించిన ఆయా శాఖలలో పురోగతిని అధికారులు నిశితంగా పరిశీలించాలన్నారు. గ్రామాలలో పర్యటించే అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను స్పష్టంగా నివేదించాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహించరాదన్నారు. నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా చేతుల పరిశుభ్రతపై విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అంగన్ వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలో సంబంధిత మాత్రలు పంపిణీ చేయాలన్నారు.ఇంటి స్థలాల దరఖాస్తుల నమోదు ప్రక్రియ తక్షణమే పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. రీ సర్వే ప్రక్రియ పూర్తయిన గ్రామాలలో రోవర్స్ యంత్రాలు వినియోగించి శాశ్వత ధ్రువపత్రాలు సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం జిల్లాకు విడుదలైన రూ.80 లక్షల నిధులను వినియోగించుకోవాలన్నారు. జిల్లాకు ఒక లక్ష ఆయుష్మాన్ భారత్, వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయన్నారు వాటిని తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ఆర్డీవోలు, ఎంపిడిఓ లను ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ సయ్యద్ ఖుద్ బుద్దీన్ షా ఖాఖై మస్తాన్ అవులియా 143వ ఉర్సు

బాపట్లటౌన్, మేజర్‌న్యూస్: గురువులకు గురువై, సద్గురువులకు చక్రవర్తియై అఖండ దివ్వతేజ స్వరూపంతో నిండిన వెలుగు శ్రీ హజరత్ సయ్యద్ ఖుదుద్దీన్ఃఖాఖై మస్తాన్ అవులియా తన చిన్న వయస్సులో తిరుచునాపల్లి, నాగూర్ నుండి బయలుదేరి అజ్మీర్, గుల్బర్గా,హైదరాబాద్ మున్నగు ప్రదేశాలలో తపస్సు చేసి బాపట్ల గ్రామం చేరి అనేక మహిమలను చూపించి 143 సంవత్సరముల క్రితం సిద్ధిపొందినారు. బాపట్ల పట్టణం గుంటూరు గేటువద్ద దర్గా నిర్మించబడినది. అప్పటి నుండి భక్తులకు అనేకములైన బాధలను తొలగిస్తూ మోక్షమార్గం చూపిస్తున్నారు.06-02-2024 మంగళవారము రాత్రి గం.7-00 లకు గుంటూరు గేటు వద్ద గల దర్గా దగ్గర నుండి రంగురంగుల లైటింగుతో గంధము, జండా ఊరేగింపు బయలుదేరి తెల్లవారు ఝామున దర్గాకు చేరును. కావున యావన్మంది. విచ్చేసి నేత్రానందకరమగు దర్గా గుమ్మజును తిలకించి చందనపుష్ప



ప్రసాదములను స్వీకరించి ఇహపరలోక సుఖసౌఖ్యాదాయకరమగు భక్తిరసం గ్రోలి వెలలేని మోక్ష సామ్రాజ్యాలను పొందుదురు గాన అందరూ విచ్చేయ ప్రార్ధన.06-02-2024 మంగళవారము రాత్రి గం.7-00 లకు మేళతాళాలతో ఉర్సు 07-02-2024 బుధవారము దీపాధన, మిలాదేషరీఫ్ 08-02-2024 గురువారము తహలీల్ ఫాతిహా 06-02-2024 మంగళవారము రాత్రి అన్నదాన కార్యక్రమము జరుగునని దర్గాకమిటి తెలిపారు.

## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తరిమికొడదాం: జెల్దీ భాగ్య శ్రీధర్

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు కార్మికులు, కర్షకులు, హక్కులను కాలరాస్తున్న క్రమంలో ఈనెల 16న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జెల్దీ భాగ్య శ్రీధర్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కార్మిక, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మికుల పట్ల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల నెత్తిన భారాలు మోపటమే కాక వ్యవసాయ,పారిశ్రామిక రంగాలను, ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నారని, దేశంలోని కొంతమంది కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ధారపోస్తూ ఆదాని, అంబానీలకు




ఊడిగం చేస్తున్నారని ఇటువంటి స్థితిలో రైతులు, వ్యవసాయ కార్మికులు, సంఘటిత, అసంఘటిత కార్మికులు సంఘటితంగా మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 16న జరుగు సమ్మెను జయప్రదం చేసి మోడీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, మామిడి బత్తుల వెంకటేశ్వరరావు, పల్లప్రోలు ఫనింద్రబాబు, పి శ్రీను, మామిడి బత్తుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమము నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

బాపట్ల, మేజర్‌న్యూస్: స్పందన అర్జీలు పునరావృతం కాకుండా సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు సూచించారు. ఫిబ్రవరి 05న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించారు. వరకట్న వేదింపులు, కుటుంబ సమస్యలు, భూవివాదాలు, ఆర్థికపరమైన లావాదేవీలు ఇతర సమస్యలతో మొత్తం 49 మంది అర్జీ దారులు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాది దారులు వారి సమస్యను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. ఫిర్యాది దారులు సమస్యలను కూలంకషంగా విని, వారి అర్జీలను పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా ఫిర్యాది దారుల సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.



స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్పీ జిల్లా పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతోపాటు బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ మురళీకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లూరు తహశీల్దారుగా ఉయ్యాల పుల్లారావు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు తహసి ల్దార్ కార్యాల యానికి సోమవారం ఉదయం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కొల్లూరు మండలం తహసిల్దార్ ఉయ్యాల పుల్లారా వు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డిప్యూటీ తహసిల్దార్ శివ త్రివేణి, కార్యాలయ సిబ్బంది, మండల పరిధిలోని వీఆర్వో లు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## నాగరాజు పరామర్శిస్తున్న జనసేన నేత రాజేష్



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: వేమూరు మండలంలోని జంపని గ్రామా నికి చెందిన జనసేన పార్టీ నాయకులు మాతంగి నాగరాజు తండ్రిగారైన మాతం గి నాంచారయ్య అనారోగ్య కారణాలతో ఆదివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్,జంపని గ్రామంలో నాంచాం య్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పార్టీ నాయకుడు,మృతుని కుమారుడైన నాగరాజుకు ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు రూ 5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు చావలి గ్రామ సర్పంచ్ విష్ణుమొలకల శ్రీనివాస రావు,దాది సీతారామయ్య, బండారు నాగరాజు తదితరులున్నారు.

## నేడు భట్టిప్రోలులో జగనన్నకు చెబుదాం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జే బీ వీ మల్లికార్జునరావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా విచ్చేయనున్నట్లు ఆయన తెలి పారు.జిల్లా స్థాయి అధికారులు,రేపల్లె



ఆర్డీవో బిఎస్ హేలా షారోన్ విచ్చేయు చున్నార న్నారు.కావున మండల స్థాయిలో జరగ నున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలం దరూ వినియోగించుకోవాలని ఎంపీ డీవో మల్లికార్జున రావు తెలియజేశారు.

# కొత్తపట్నంలో భూ కబ్జాలను అడ్డుకున్న బీజేపీ నేతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కొత్తపట్నం తాసిల్దార్ కార్యాలయం ఎదురు జగనన్న ప్లాట్‌లకు దగ్గరగా మెయిన్ రోడ్డు ప్రక్కన సర్వే నంబర్ 1368/ఏలో కొందరు వ్యక్తులు కలిసి పంట కాలువను పూడ్చి మరీ ఆక్రమణకు పాల్పడు తున్నారని మండల బిజెపి అధ్యక్షుడు నాడారు సుబ్రహ్మణ్యం తాసిల్దార్ ఎస్. సురేష్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నూతనంగా తాసిల్దార్ బాధ్యతలు చేపట్టిన అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్‌కు బీజేపీ గ్రామస్తులతో కలిసి అడ్డుకునే చర్యలు చేపట్టింది. ఎన్నికల బదిలీలు భాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం నుండి కొత్తపట్నం కు బదిలీ అయ్యారు ఇప్పటివరకు కొత్తపట్నం మండల తాసిల్దారుగా పనిచేసిన బివి రమణ రావు పల్నాడు జిల్లాకు బదిలీ అయినట్లు తెలిసింది.ఈ విషయమై మండల తహశిల్దారు మాట్లాడుతూ భూకబ్జాదాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ సురేష్ హెచ్చరించారు. కొత్తపట్నం మండలంలో భూ కబ్జాలు ను అడ్డుకునే విషయంలో బీజేపీ పార్టీ గత మూడేళ్లుగా పోరాడుతూనే వుంది విజయాలు సాధిస్తూనే వుంది, ఇప్పుడు కూడా విజయం తప్పకసాధిస్తుంది కొత్తపట్నం బీజేపీ పేదల పట్ల పేదల సమస్యల పట్ల భూ కబ్జాల పట్ల ఎప్పుడు ఎవరికి భయపడక ప్రలోభాలకు లొంగ కుండా నీతి నిజాయితీలు కలిగిన రాజకీయాలు చేస్తుంది అని కొత్తపట్నం మండల బీజేపీ అధ్యక్ష్యులు నాడారు సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చిన్ని రాములు, మహిళా మోర్చ నాడారు తులసి,లింగం గుంట వనజ, ఎన్. కీర్తి, పిన్ని కృపారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : యండమూరి రచించిన మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందని అల్లూరు ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు తెలిపారు. సోమవారం ఒంగోలు 5-2-24 జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అల్లూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు పూర్వపు జడ్జి వి.నాగేశ్వరరావు యండమూరి వీరేంద్రనాథ్ రచించిన మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు యండ మూరి రచించిన వంద సూత్రాలు పుస్తకాన్ని బాగా చదివి మంచి మార్కులతో మీ స్కూలుకుమీ మీ తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. చెడు స్నేహాలకు అలవాట్లకు బానిసలు కాకుండా సెల్ఫోన్ టీవీలకు దూరంగా ఉండి మీ ఉపాధ్యాయులు చెప్పే చదువులు శ్రద్ధగా అర్థం చేసుకొని మంచి మార్కులతో విజయం సాధించాలని కోరారు. ఈ



సందర్భంగా ప్రముఖ మెజీషియన్ బివి.రామన్ మూఢనమ్మకాలకు వ్యతి రేకంగా శాస్త్రీయ ఆలోచనతో ఉండాలని కోరుతూ మ్యాజిక్‌రూపంలో విద్యా ర్థులను చైతన్యపరిచాడు. సిఐటియ నాయకులు పసుపులేటి నరసింహా రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. చిన్న వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించారు. సభ అనంతర విద్యార్థులకు పుస్తకాలతో పాటు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## వారం రోజులు గడుస్తున్నా వైద్యాధికారులపై చర్యలేవి?: సుజన్ మాదిగ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో 2020లో ఇచ్చిన నోటిఫికేషన్‌లలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, రేడియో గ్రాఫర్స్, ఎంఎస్డబ్ల్యూ ఉద్యోగాలపై అప్పుడు అవకతవకలు జరిగాయని, జిల్లా కలెక్టర్ విచారణ చేయమని, జిల్లా పరిషత్ సీఈవో, చీమకుర్తి మెడికల్ ఆఫీసర్, డీఈవో తదితరులను ఎంక్వైరీ చేయమని ఆదేశాలు ఇవ్వగా వారు ఎంక్వైరీ చేసి గత వారం రోజులు క్రితం ఎంక్వైరీ రిపోర్టును జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని సుజన్ మాదిగ అన్నారు. అయినప్పటికీ సోమవారం వరకు జిల్లా కలెక్టర్ వారిపై చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధాకర విషయమని ఆయన అన్నారు. తేట తెల్లగా, తప్పులు తడ కలుగా, 41మంది నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు ఇచ్చిన అధికారులపై, అభ్యర్థులపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తుందని సుజన్ మాదిగ అన్నారు. మరలా ఈ రిపోర్టును హెడ్ ఆఫీస్, ప్రిన్సిపల్ సెక్రె టరీకి పంపాలని చూస్తున్న వైనాన్ని ఆయన తప్పు పట్టారు. ఇదే 2020 నోటిఫికేషన్‌లో తప్పుడు సర్టిఫికెట్లు పెట్టారని బేస్తవారిపేట మండలం గలిజేరుగుల్లలో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ మమీగడ వాసంతిని వెంటనే ఉద్యోగం తొలగించారని, మరి 41 మంది తప్పుడు సర్టిఫికెట్ లతో ఉద్యోగం చేస్తుంటే, వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని సుజన్ మాదిగ అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి, తప్పుడు ఉద్యోగం చేస్తున్న వారిపై దానికి సంబంధించిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు.

## ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో జంగిల్ క్లియరెన్స్‌కు నాంది : హర్ష ప్రీతం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర కేసరి యూనివర్సిటీలో జంగిల్ క్లియరెన్స్‌కి చేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాల యం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జంగిల్ క్లియరెన్స్ చేసి చుట్టుప్రక్కల ఉన్న పరిసరాలను పిచ్చి మొక్కలను తొలగించి క్యాంపస్‌ను అహ్లాదకరంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వహణ కర్త, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ స్వచ్ఛభారత్‌లో భాగస్వామ్యులు కావాలని ప్లాస్టిక్‌ను నిషేధించే కార్యక్రమంలో ప్రజలతో కలిసి భాగస్వాములు కావాలని ప్లాస్టిక్ వలన నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నాయని దాని ద్వారా మానవ జీవన మనుగడకు ప్రమాదకరంగా మారుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. సోమశేఖర్, డిన అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డాక్టర్ పి. వెంకట్రావు, డాక్టర్ ఆర్ శ్రీనివాస్, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## బాధ్యతగా ఉద్యోగం చేయాలి

**18 మందికి కారుణ్య నియామకాలను అందజేసిన జిల్లా కలెక్టర్**




ఒంగోలు, మేజర్‌న్యూస్: సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో 18 మంది నిరుద్యోగులకు కారుణ్య నియామకాల పత్రాలను జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అందజేశారు. ఆర్టీసీ, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ మరణించిన వారి వారసులకు వారి విద్యార్హతలను బట్టి ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేయాలని, ప్రతి విష యాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని అన్నారు. ఏ పని చెప్పినా చేయడానికి వీలుగా కార్యాలయానికి చెందిన ప్రతి అంశాన్ని నేర్చుకొని, బాధ్యతగా పని చేయాలన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా నోడల్ అధికారి టి.ఉషారాణి, కలెక్టరేట్ పరిపాలనాధికారి చిరంజీవి పాల్గొన్నారు.

## గణిత ప్రతిభ పరీక్షలో శ్రీ సూర్య విద్యార్థుల ప్రతిభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రామానుజన్ అకాడమీ (రామచంద్రాపురం) వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలో స్థానిక అన్నవరప్పాడు లోని శ్రీ సూర్య విద్యానికేతన్ విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ రామాల వెంకటరామిరెడ్డి తెలియచేశారు. 5వ తరగతి విద్యార్థి ఎం.జస్వంత్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి, నాలుగవ తరగతి విద్యార్థి కె.చైతన్య, రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి, 8వ తరగతి విద్యార్థి పి.జెస్సు రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి, తొమ్మిదవ తరగతి విద్యార్థిని కె.ఏకాంకిత రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతిని, ఇంకా ఏడుగురు విద్యార్థులు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ట్రోఫీలను, పుస్తకాలను, ప్రశంసా పత్రాలను, అంద జేశారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ బిఎస్సార్ శాస్త్రి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## మీ గెలుపు మా బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

సంతనూతలపాడు లోకసత్తా పార్టీ అభ్యర్థి వరుకూటి రాము, వైసిపి నాయకులు వరుకూటి ప్రేమ్ చందు, వరికూటి వంశీ, తాళ్లూరి జయంత్ బాబు, వేమూరి ప్రేమ్ కుమార్, షైక్ సుభాని, కొప్పోలు చైతన్య తదితరులు పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు యేండ్లూరి రవి, గుడ్లపల్లి సాయి జనార్ధన్, బొడ్డపాటి వెంకట్, గుంటూరు శ్రీహరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**4వ డివిజన్‌లో 50 కుటుంబాలు....**

జనం కోసం జనార్దన్ కార్యక్రమంలో భాగంగా 4వ డివిజన్‌కు చెందిన సీనియర్ వైసీపీ నాయకులు షైక్ అన్వర్ బాషా ఆ పార్టీని వీడారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. వారిలో పాటు 50 కుటుంబాలు వైసీపిని వీడి టిడిపిలోకి వచ్చారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కనిగిరి కొండపై తెలుగుదేశం జెండా ఎగరేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం అధికారంలోకి వస్తే నామినేషన్లు కూడా ఉండవని వారు చూపిన మార్గంలో మన పార్టీ కూడా నడుస్తుందని రాబోయే ఎన్నికల్లో 35 నుండి 40 వేల వరకు మెజారిటీతో గెలుస్తామని తెలిపారు. జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ఎస్సీలలో క్రిస్టియన్లు వైయస్సార్ పార్టీకి ఓటు బ్యాంకుగా ఉన్నారని గ్రామాలలో ఉన్న ఎస్సీలకు అవగాహన కల్పించడం జరిగిందని వారు 2024లో టిడిపికి ఓటు వేస్తామని తెలిపారు అన్నారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ మాట్లాడుతూ కష్టపడి తెలుగుదేశం పార్టీని ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్: కుల మతాలకు అతీతంగా పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను అన్యాయం చేసింది జగన్మోహన్ రెడ్డిని 2024లో ప్రజలు గద్దె నింపుతారని కార్యకర్తలు పని చేయాలని సూచించారు. మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ విభేదాలు పక్కన పెట్టి కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.

**ఉగ్ర పుట్టినరోజు వేడుకలు...**

విస్తృతస్థాయి సమావేశం అనంతరం డాక్టర్ ముక్కు ఉగ్ర సింహారెడ్డి ముందస్తుగా పుట్టినరోజు వేడుకలను పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, లాయర్ బాల నారాయణ, మండల టిడిపి అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, వెన్న రమణారెడ్డి, బొబ్బా భూపాల్, చందా బాలకాశిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్య మోటాటి సుబ్బారెడ్డి, కీసర రమణారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తులసి భర్తను కఠినంగా శిక్షించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దళిత యువతి తులసిని బెదిరించి, కులాంతర వివాహంచేసుకొని తులసి మరణానికి కారణమైన కేశన సాయిపై ఎస్సీ, ఎస్టీ కేసు క్రింద అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు డిమాండ్ చేశారు. నగరంలోని ఇందిరా కాలనిలో తులసిమెనత్త కోటేశ్వరమ్మతో తులసి మరణానికి కారణం తెలుసుకొని అనంతరం వెంగళరావు మాట్లాడుతూ రౌడీ షీటర్ కేసన సాయి రాఘవేంద్ర ఇందిరా కాలనీకి చెందిన మాల కులం నకు చెందిన లింగ్గోటి తులసిని గత ఏడాది ఫిబ్రవరి 5వ తేదీన ప్రేమ వివాహం చేసుకున్నాడు. అతని సైకో చేష్టలకు భయంతో భీతి ల్లిపోయిన తులసి ఎలుకల మందు త్రాగి ఆత్మ హత్యా ప్రయత్నం చేయగా ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతూవుండగా తులసి గత శనివారం తుదిశ్వాస విడిచారు. తులసి మృతికి కారుకుడైన కేసన సాయిను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు చప్పిడి వెంగళరావు డిమాండ్ చేశారు. వెంగళరావుతో వైసీపీ మహిళా నాయకురాలు శ్రీమతి సువర్ణ, దళిత మహిళా నాయకురాలు రాజేశ్వరి వున్నారు.

## ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి అందిచడమే లక్ష్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: పంచాయితీ లో ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేసేందుకు చర్యలు పనులు ప్రారంభించామని రేపల్లె నియోజకవర్గ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, కైతేపల్లి సర్పంచ్ మండలి అంజయ్య అన్నారు. సోమవారం జలజీవన్ మిషన్ పథకం కింద పంచాయతీ పరిధిలో గల ఎస్సీ కాలనీలలో మంచినీటి సరఫరా పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సహకారంతో గతంలో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశామని ప్రస్తుతం మంచినీటి సమస్య తలెత్తకుండా జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కుల్లాయి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జజ్జవరపు రవి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఉపవిద్యాశాఖాధికారి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మార్కొండా పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఉపవిద్యా శాఖాధికారి చంద్రమౌళీశ్వర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు, విద్యార్థుల నోటు పుస్తకాలు, ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలను, డైరీలను బైజూస్ తాబులు పాల్ ల్యాబ్, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులును అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారి కరుణకుమారి, ప్రధానోపాధ్యాయులు చావా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యాపారి ఫోస్టాక్ శిక్షణ, సర్టిఫికేషన్ పొందాలి



చీమకుర్తి, మేజరన్యూస్: పట్టణంలో జె అండ్ యం కన్వెన్షన్ హాల్ నందు ఆహార భద్రతా శిక్షణ, సర్టిఫికేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులైన చీమకుర్తి మునిసిపల్ కమిషనర్ ఎన్.ఈశ్వర్ రాజు మాట్లాడుతూ ఆహార సంబంధమైన వ్యాపారంలో ఉన్న ప్రతీ వ్యాపారి ఫోస్టాక్ శిక్షణ, సర్టిఫికేషన్ పొందాలని అన్నారు. పట్టణంలోని డాక్టర్ జవహర్ మాట్లాడుతూ ప్రతీ వ్యాపారి హైజెనిక్‌ను పాటిస్తూ ఆహార పదార్థాలను పరిశుభ్రంగా అందించాలి, కల్తీలను గుర్తించి ప్రజలు కల్తీ లేని ఆహారంను తీసుకోవాలని వ్యాపారులు ఆదర్శంగా ఉండాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ యశోద దేవి పాలకొలను వ్యాపారులు వ్యక్తిగత పరిశుభ్రతా, ఆహారం విషయంలో భద్రత తీసుకోవాలి ఎఫ్ఎస్ఎస్ఎఐ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్‌ను తప్పకుండ పాటించాలి. కల్తీని ఎలాగుర్తించాలో వాటిని ఎలా నియంత్రించాలో శిక్షణ ఇచ్చారు. ఆహార భద్రత, నైపుణ్యతను పెంపొందించుకోవడం కోసమే ఈ ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది ఈ బ్యాచ్ నందు వివిధ రకాల వ్యాపా రులు అనగా హెూటల్స్, రెస్టారెంట్స్, ఫాస్టుఫుడ్ సెంటర్స్ వారు, పండ్ల దుకాణ దారులు, బేకరీ వారు, టీ, టిఫిన్స్ అమ్మువారు, మాంసం అమ్మువారు, చిప్స్ తరుచేయు వారు పాల్గొన్నారు, ఈ శిక్షణ కార్యక్రమంను నిర్వహించినవారు పాన్ ఇండియా ట్రైనింగ్ పార్టనర్ కేవీజీవీఎం ప్రతినిధులు సింధు జోస్, మోహన్ బాబు, ప్రకాశం జిల్లా కో ఆర్డినేటర్ టీ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల సమ్మేళనం తెదేపా

### బడుగు బలహీన వర్గాల ఆదరణ చూసి ఓర్వలేక తప్పుడు రాతలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ అన్ని కులాలను ఆదరిం చేది ఒక్క తెలుగుదేశం పార్టీ అని అన్నారు. తెలుగుదేశం పార్టీ పై పెరుగు తున్న ప్రజా అభిమానం చూసి తట్టుకో లేక తప్పుడు కథనాలు రాస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు తోట నారాయణ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ యాదవ సామజిక వర్గాన్ని, ఎస్సీ సామాజిక వర్గాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఈ వర్గాలపై భౌతిక దాడులు చేసిందని తెలుగుదేశం పార్టీ పై మీరు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. మా మధ్య ఎటువంటి బేధాభిప్రాయాలు లేవు.ఎవ్వరు కూడా ఒకరి మీద ఒకరు దాడి చేసుకోలేదు. మా ఐక్యత ను చూసి ఓర్చుకోలేక నేడు సాక్షి పేపర్ ను అడ్డం పెట్టుకొని కుల రాజకీయలకు ఆద్యం పోస్తున్న సాక్షి కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి తానికొండ దయ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ప్రభంజనం తట్టుకోలేని వైసీపీ పార్టీ సొంత పత్రికను అడ్డం పెట్టుకొని కులాల మధ్య కుంపట్లు పెట్టి చోద్యం చూస్తున్న వైసిపి నాయకుల పనికిమాలిన ప్రయత్నాన్ని గర్హిస్తున్నాం బాపట్ల శాసన సభ్యులు కోన రఘుపతి మీ పార్టీ విధానాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు సమాజంలోని అన్ని కులాలను రాజ్యాంగ దిశ గా తీసుకువెళ్లిన ఘనత తెలుగుదేశం పార్టీదే , బలహీన వర్గాలకు ఎస్ సి ,ఎస్ టి, మైనార్టీ వర్గాలకు సమాజంలో సముచిత స్థానము కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ ఎస్ సి ల ప్రయోజనాలను పరిరక్షించి అనేక పథకాలను ప్రవేశ పెట్టి ఎస్ సి లను ఆర్థికంగా రాజకీయంగా చైతన్య వంతులుగా తిరిచిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ.బాపట్ల నియోజకవర్గములో వేగేశన నరేంద్ర వర్మ నాయకత్వం లో బలహీన వర్గాలు, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ వర్గాలు సమాజంలోని అని సామాజిక వర్గాలు ప్రగతి పథంలో పయనిస్తుంటే ఓర్చుకోలేక చంద్ర బాబు పట్ల నరేంద్ర వర్మ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి బెదిరి పోయి ఓటమి తప్పదన్న భావనాతో మీరు చేస్తున్న ఈ అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనిస్తూనే వున్నారు. తగిన రీతిలో మీకు బుద్ధి చెప్పి ఈ రాష్ట్రం నుండి వైసీపీ ని గద్దె దింపడమే లక్ష్యంగా ప్రజానీకం పనిచేస్తున్నారు.ఈ కార్యక్రమము లో తెలుగుదేశం పార్టీ నాయకులు నక్కల వీర రాఘవయ్య, నక్కల వెంకట స్వామి, వడ్లమూడి వెంకటేశ్వర్లు, బడుగు నాగేశ్వర రావు, కూచిపూడి శ్యాం సుందర్, హనుమాన్ జి , బాల కోటేశ్వర రావు, హరి బాబు, బడుగు యోహాన్ తదితరులు పాల్గొన్నారు

## 8న వేమూరులో సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ప్రారంభం

### -వైద్యాధికారి డాక్టర్ హరిణి





వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన వేమూరు లో రూ 8.6 కోట్ల తో నూతనంగా నిర్మించిన సామాజిక,ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఈనెల 8వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హరిణి సోమవారం తెలిపారు.గతంలో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రం 30 పడకల వైద్యశాల సౌకర్యాలకు సరిపోక పోవడంతో నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రూ 8.06 కోట్ల వ్యయంతో వో పి విభాగం కోసం ఒక భవనం,ఇన్ పేషెంట్ వార్డుల కోసం మరో భవనం నిర్మించినట్లు తెలిపారు.అదేవిధంగా సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులతో కూడిన వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య పరికరాలను కూడా ప్రభుత్వ సమకూర్చడం జరిగింద న్నారు.ఈ నూతన భవన ప్రారంభోత్సవానికి,స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మే రుగ నాగార్జున,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, జిల్లా ఇన్చార్జి మంత్రి కొట్టు సత్యనారా యణ,పలువురు ప్రజాప్రతినిధు లు,స్థానిక ప్రజాప్రతినిధులు హాజరవుతారని డాక్టర్ హరిణి తెలియజేశారు.

## పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దుండివారిపాలెం గ్రామంలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏడు కొండలు, ఎంపీపీ వనజ, సర్పంచ్ ముని రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు సాగర్, జిల్లా కార్యదర్శి పరమానంద కుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య రాకుండా మంచి నీటి కుళాయిలు



రేపల్లె, మేజర్‌న్యూస్: పంచాయతీ పరిధిలో వేసవి సమయంలో మంచినీటి సమస్య తలెత్తకుండా జలజీవన్ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మంచినీటి కుళాయిని ఏర్పాటు చేస్తున్నామని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి భాను కోటి అన్నారు. సోమవారం తుమ్మల పంచాయతీ పరిధిలో గల గాదెవారిపాలెం, చంద్రమౌళి నగర్,లో మంచినీటి సరఫరా నిమిత్తం పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భానుకోటి మాట్లాడుతూ గతంలో వేసవి కాలంలో మంచినీటి కి చాలా ఇబ్బందులు పడేవారమని కానీ ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు సహకారంతో గ్రామంలో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రతిఒక్కరు జగనన్న చేస్తున్న అభివృద్ధి అందిస్తున్న సంక్షేమం గుర్తించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ కి పూర్తి మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుపాకుల దీపికా సురేష్, ఎం. పి.టి.సి.సభ్యులు మరియకుమారి,రేపల్లె బసవపున్నయ్య, రేపల్లె వెంకటేశ్వరరావు, గాదె కృష్ణయ్య,దేవరకొండ రామాంజనేయులు(అనిల్)తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు రెడ్ క్రాస్ సేవలు వెల కట్టలేనివి



రేపల్లె, మేజర్‌న్యూస్: అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సహాయం వెలకట్టలేనివని మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ అన్నారు. సోమవారం ఇటీవల రేపల్లె మున్సిపాలిటీలోని 13వ వార్డు నందు సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఐదు యానాది కుటుంబాల వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా బ్రాంచ్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో విలువైన వంట సామాగ్రి, నాణ్యత కలిగిన టార్పాలిన్ పట్టా హైజిన్ కిట్టులను అగ్ని ప్రమాద బాధిత కుటుంబాల వారికి అందచేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ కాలవ కట్టల పైన నివసిస్తున్న అత్యంత నిరుపేదలైన యానాది కుటుంబాల వారు ఈ అగ్ని ప్రమాద బారిన పడటం చాలా దురదృష్టకరమని వారిని తప్పకుండా ప్రభుత్వం తరఫునుండి మున్సిపాలిటీ తరఫునుండి ఇలా అంతర్జాతీయ సేవా సంస్థ అయిన రెడ్ క్రాస్ తరఫునుండి కూడా తప్పకుండా వారిని ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా విపత్తుల నిర్వహణ కమిటీ కన్వీనర్ అడుసు మల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ పరిధిలోను జిల్లా పరిధిలోను ఎక్కడైనా నిరుపేద కుటుంబాల వారు ఈ అగ్ని ప్రమాదాల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు వారికి తమ అంతర్జాతీయ సేవా సంస్థ రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ అండదండలు అందజేస్తూ చేయూతను ఇవ్వటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల యానాది మహానాడు అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సిఫార్డు స్వచ్ఛంద సేవా సంస్థ రేపల్లె నగరం మండల కోఆర్డినేటర్లు పెట్ల మరియ జ్యోతి, కొమరగిరి నాగేశ్వరరావు స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## సీపీఎంకు ప్రజలు అండగా ఉండాలి

చీమకుర్తి, మేజరన్యూస్: ప్రజల కోసం పోరాడే సీపీఎంకు అండదండలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి పూసపాటి వెంకటరావు అన్నారు. సీపీఎం ప్రజానిధి కాంపెయిన్‌లో భాగంగా ఆది, సోమవారాలలో కెవి పాలెం, చీమకుర్తి, నిప్పట్లపాడు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి సీపీఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వెంకటరావు మాట్లాడుతూ ఇటీవల కాలంలో అంగన్వాడీ, మునిసిపల్, ఆషాలు ఇతర కార్మికుల పోరాటాలు నడిచినప్పుడు వారికి అండగా నిలిచినది సీపీఎం అన్నారు గతంలో ఇల్లస్థలాలు, పట్టాల కోసం పోరాడి విజయం సాధించినది అన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరల కోసం పోరాడుతున్నది సీపీఎం అన్నారు. అలాంటి సీపీఎంకి ప్రజలు విరాలాలిచ్చి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు పమిడి వెంకట రావు, మండల నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, క్రిస్టిపాటి చిన్నపరెడ్డి, బెజవాడ శ్రీను కొల్లూరి వెంకటేశ్వర్లు, శీలం ఆదినారాయణ, బొడ్డు ఓబులేసు, పులి ఓబులరెడ్డి, చిట్టేల కొండ య్య, దరిసి సుధాకర్, నల్లూరి కృష్ణయ్య, మాదాల నరసింహారావు, రావూరి వెంకట రావు, నుగ్గు శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్ బాధ్యతలు స్వీకరణ



రేపల్లె మేజర్ న్యూస్: రేపల్లె మండల తహశీల్దారు గా చొప్ప రవీంద్ర బాబు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల బదిలీలో భాగంగా బదిలీలలో భాగంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఇంజమూరు నుంచి బదిలీపై వచ్చారు. తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## భట్టిప్రోలు తహశీల్దారుగా ఎం సుభద్ర



భట్టిప్రోలు,మేజర్న్యూస్: భట్టిప్రోలు మండల తహసిల్దారుగా ఎం సుభద్ర సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇ క్కడ తాహసిల్దారు గా పనిచేసిన ధూళిపూడి వెంకటేశ్వరరావు ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా ఇంకొల్లు తహసీల్ధారుగా బదిలీ పై వెళ్లారు.ఈ నేపథ్యంలో నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుండి ప్రస్తుత తహసిల్దారుగ సుభద్ర భట్టిప్రోలు వచ్చారు. ఈమెకు, డిప్యూటీ తహసిల్దారు, కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ శివరామకృష్ణ,వీఆర్వోలు సాదర స్వాగతం పలికి, పుష్పగుచ్చాలు అందించి,శాలువాలతో సత్కరించారు.

## అల్లూరుమహిళా వాలీబాల్ జట్టు జిల్లా లో రెండో స్థానం



పిట్టలవానిపాలెం, మేజర్న్యూస్: పిట్టలవానిపాలెం మండలంలోని అల్లూరు గ్రామానికి చెందిన మహిళ వాలీబాల్ జుట్టు వాలీబాల్ పోటీల్లో జిల్లాలో రెండో స్థానం గెలుపొందిన మహిళలకు గౌరవ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష చేతుల మీదుగా ట్రోపీ మరియు ప్రశంస పత్రమును అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రామపంచా యతీ కార్యదర్శి శివకుమార్ ప్రత్యేకంగా అభినందిం చారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికై పెద్దన్న పాత్ర పోషిస్తా: గోగన ఆదిశేషు



బాపట్ల, మేజర్న్యూస్: జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ ఆదేశాల మేరకు బాపట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటు మన సమస్యల పరిష్కారానికి పెద్దన్న పాత్ర పోషిస్తానని జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరతానని మీ మద్దతు ఉమ్మడి అభ్యర్థికి తెలపాలని కోరారు. అధికారంలో లేకపోయినా మనం దివ్యాంగులకు, దివ్యాంగుల క్రీడాకారులకు జనవాణి కార్యక్రమంలో ఆర్థిక సహాయం చేశారని తెలియజేసి వారిని చైతన్య పరిచారు. ఈ క్రమంలో రేపు సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులకే మీ మద్దతు, మీ కుటుంబ సభ్యుల మద్దతు కూడా ఇవ్వాలని కోరారు.

# రాజన్న, సుబ్బన్న తనయులను గెలిపించండి

- పేదలు కోసం 124సార్లు బట్టన్ నొక్కిన జగనన్న
- విమర్శలుకు దడవని నైజం
- ప్రశంసలకు లొంగని తత్వం బూచేపల్లి కుటుంబానిది
- ఎన్నికల ప్రచారంలో బూచేపల్లి



దర్శి, మేజర్న్యూస్: ప్రజానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు, ముఖ్యమంత్రి జగనన్న, పేదల పెన్నిధి స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి తనయుడు శివ ప్రసాద్ రెడ్డిని గెలిపించాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అన్నారు. దర్శిలోని ఒకటో వార్డు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి ఛైర్ పర్సన్ వెంకాయమ్మ మాట్లాడుతూ పేద ప్రజలు అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందెందుకు 124సార్లు బటన్ నొక్కి నేరుగా వారి అకౌంట్‌లో డబ్బులు జమ చేసిన ఏక్యైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన సంక్షేమం, అభివృద్ధి చేసిన నాయకుడు జగనన్న అని అన్నారు. ఎందరు విమర్శలు చేసిన జడవని నైజం బూచేపల్లి కుటుంబం అని అన్నారు. పొగడ్తలు కు, ప్రశంసలు లొంగని తత్వం బూచేపల్లి కుటుంబం అని నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమం పైనే తమ దృష్టి అని గత 20సంవత్సరాలు నుండి దర్శి అభివృద్ధి కృషి చేస్తునమాని వెంకాయమ్మ అన్నారు. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చెప్పే కళ్ళ బొల్లి మాటలను ప్రజలు నమ్మే వారే లేరని ప్రజలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేసిన నాయకుడు జగనన్న అని దేశంలోని ముఖ్యమంత్రిలకు జగనన్న ఆదర్శం నిలిచాడని అన్నారు. అక్క చెల్లమ్మలకు చెప్పిన విధంగా జగనన్న డ్వాక్రా మహిళకు ఋణ మాఫి చేసి మాట నెలబ్బేట్టుకున్న ఎక్యేక నాయకుడు జగనన్న అని అన్నారు. కార్యక్రమానికి ముందుగా దేవాలయంలో బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి, నందిని పూజలు నిర్వహించారు. గజమాలతో కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

# వినియోగదారులకు విద్యుత్ బిల్లుల మోత



తర్లుపాడు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన తర్లుపాడులో వినియోగదారులకు అధిక విద్యుత్ బిల్లుల మోతతో బెంబలెత్తుతున్న వినియోగదరులు దాదాపు తర్లుపాడు గ్రామంలో విద్యుత్ బిల్లుల బాధితులు 40 మంది దాకా ఉన్నారు. అందులో కొంతమంది ఏఈకి విద్యుత్ బిల్లు అధికంగా వచ్చిందని అర్జీలు ఇచ్చిన పట్టించుకోకపోవడంతో సోమవారం తర్లుపాడు తహసీల్దార్ అబ్దుల్ హమీద్‌కి స్పందనలో ఫిర్యాదు చేశారు. తర్లుపాడులో సర్వీస్ నెంబర్ 4222301000603, 4222301000096, 4222301001439,4222301001902, అన్ని విద్యుత్ బిల్లులకు అధికంగా 15 వేల పైగా బిల్లులు వచ్చాయని కూలి నాలి చేసుకొని బ్రతికే మాకు ఇంత బిల్లులు రావటం ఏంటని ఇది కేవలం విద్యుత్ అధికారుల తప్పిదం కారణంగా తర్లుపాడు గ్రామంలో 40 మంది బాధితులు ఉన్నారని, ఇంట్లో యజమాని ఉన్న, షాప్‌లు తెరచి ఉన్న నిర్లక్ష్యంతో డోర్ లాక్ కొట్టి వినియోగ దారులకు పెనాల్టీలు పడేలా తర్లుపాడు విద్యుత్ అధికారుల తీరు ఉన్నదని వినియోగ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా విద్యుత్ బిల్లు తగ్గించమని తిరిగి తగ్గిస్తామని చెప్పి చివరకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా విద్యుత్ కనెక్షన్ ను తొలగిస్తిన్నారని ఇదేంటి సార్ అని అడిగిన వారిపై తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని నెపం తో పోలీస్ పిర్యాదు చేసి బయపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అధిక బిల్లు వచ్చిన వినియోగ దారునికి విద్యుత్ బిల్లు తగ్గించి నిర్లక్ష్యం వహిస్తున్న విద్యుత్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య పరిష్కారానికి మోపిదేవి కృషి



రేపల్లె, మేజర్న్యూస్: వేసవిలో మంచినీటి సమస్య పరిష్కారానికి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు చేస్తున్న కృషి మరువలేనిదని మండల పరిషత్ ఉపాధ్యక్షులు పీతా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండల పరిధిలో గల మోళ్ల గుంట పంచాయితీ లో జల జీవన్ మిషన్ పథకం క్రింద ఎస్.సి.కాలనీలో మంచినీటి సమస్య పరిష్కారానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గతంలో మంచినీటి కోసం చాలా ఇబ్బందులు పడేవారమని ప్రస్తుతం ఎం. పి.మోపిదేవి సహకారంతో సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు. పంచాయితీ లో పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లబ్ధి పొందిన ప్రతిఒక్కరు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేవు నాంచారమ్మ నాంచారయ్య,నరేంద్ర, దేవరకొండ రామాంజనేయులు(అనిల్) తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వలన ఆరోగ్యం



భట్టిప్రోలు, మేజర్న్యూస్: ఏటువంటి రసాయన ఎరువులను,పురుగు మందులను వాడకుండా సేంద్రియ ఎరువులతో పండించిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల వలన ఆరోగ్యమని వ్యవసాయ అధికారి జి.మిరయ్య అన్నారు.స్థానిక మండలం ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలను ప్రజలు కొనుగోలు చేసుకొనేందుకు అందుబాటులో ఉంచారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దావూ రి వెంకటలలితమల్లేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏటువంటి రసాయన పదార్థాలు వాడకుండా పకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయల వాడకం వలన మానవ ఆరోగ్యానికి ఎంతో మేలి కరమన్నారు.ప్రతి సోమవారం ప్రజలకు అందజేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లికార్జునరావుజడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,ఎన్ ఎఫ్ ఏ బివి శ్రీనివాసరావు,ఏం టి బాలపాప,ఎల్1 శివ నాగేశ్వరమ్మ,ఎల్1 జాన్సి,ఎల్ 2సురేష్,ఐ సి ఆర్ పి ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాంపట్నం తహశీల్దార్‌గా నాగరాజు బాధ్యతలు స్వీకారం



నిజాంపట్నం, మేజర్న్యూస్ : మండలంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి అలాగే రెవిన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నిజాంపట్నం నూతన తహశీల్దార్ వై.నాగరాజు తెలిపారు.ఈ మేరకు సోమవారం అయన ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఈయన నెల్లూరు జిల్లా సంగం మండల తహశీల్దార్ గా పని చేస్తూ ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై నిజాంపట్నంకు వచ్చారు.ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కె.నెహ్రూ బాబు నెల్లూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు.నూతన బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ నాగరాజు ను డీటీ జేమ్స్ పాల్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది, పలువురు కలిసి అభినందనలు తెలిపారు.

## చంద్రబాబు తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



నిజాంపట్నం, మేజర్న్యూస్ : చంద్రబాబు అధికారంలోకి రావడం ద్వారా రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ అని రేపల్లె తెలుగు రేపల్లె తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, తెలుగు దేశం పార్టీ నాయకులు మరక ముసలయ్య, అన్నారు.సోమవారం మండలలోని అముదాలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే అనగానీ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాబు స్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరక నాగరాజు, పందరబోయిన కృష్ణ, పందరబోయిన శ్రీనివాసరావు, , పిన్నిబోయిన చింతారావు, దబ్బకూటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మేరుగను కలిసిన ఎస్సీ నాయకులు



మద్దిపాడు, మేజర్న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జునని వారి క్యాంపు కార్యాలయంలో దుడ్డు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మద్దిపాడు మండలంలోని వివిధ గ్రామాల ఎస్సీ నాయకులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి గజమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల పార్టీ అధ్యక్షుడు మండవ అప్పారావు, జెడ్పీటీసీ తేళ్ళ పుల్లారావు, కొలచనకోట సర్పంచ్ డొక్కా మరియమ్మ, సిద్దయ్య, మాజీ ఎంపీటీసీ అనపర్తి చిరంజీవి, బోడిపోగు యాకోబు, కావూరి ఏసోబు, దాసరి రాజు, కూచిపూడి యోహాను, కొక్కిలగడ్డ ప్రతాప్, కొక్కిలగడ్డ రవికుమార్, కందుల వెంకటేష్, తేళ్ల ఏసురత్నం, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాలను నిలువునా ముంచిన వైసీపీ




కొనకనమిట్ల , మేజర్‌న్యూస్: ఒక్క అవకాశం అని వైసీపీ బడుగు బలహీన వర్గాలను నిలువునా ముంచింది ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ తెలిపారు. కొనకనమిట్ల మండల 'జయహెూ బిసి'కార్యక్రమం జరిగింది. ఈ కార్యకమ్రంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటిగా తెలుగుదేశం పార్టీ మండల కేంద్రమైన కొనకనమిట్ల గ్రామం నుండి వాగ మడుగు గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన జయహెూ బిసి సభలో వారిరువురూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు అండ దండ అని, అన్న నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి అడుగు బలహీనవర్గాలను ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా ఎంపీపీలుగా



జడ్పిటిసిలుగా సర్పంచ్లుగా రాజ్యధి కారంలో భాగం ఇచ్చారని అదే ఒరవడి సృష్టించారని తర్వాత వచ్చిన నాయకులు ఆ పరంపర కొనసాగించారని, ఆ తరువాత చంద్రబాబు నాయుడు బలహీన వర్గాలకు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు, బీసీలకు ఎస్సీలకు 10 లక్షల రూపాయలు ఇచ్చి విదేశీ విద్య సౌకర్యం కల్పించారు అని ఇప్పటి వైసిపి ప్రభుత్వం అన్ని పథకాలను అటక ఎక్కించి బీసీలపై హత్యలు,దాడులు చేస్తున్నారని అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి పార్టీ గెలిస్తే బలహీన వర్గాలు బతికే పరిస్థితి లేదని కావున ఎన్నికల్లో బడుగు బలహీనవర్గాలు ఏకమై జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని మార్కాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జండా ఎగురవేయ్యాలని పిలుపునిచ్చారు.




## తెదేపా జయహెూ బిసి గర్జన

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన త్రిపురాంతకంలో తెలుగు దేశం పార్టీ మండలంలోని 24 గ్రామపంచాయతీల నుండి మండల పార్టీ నాయకులు మేకల మండల పార్టీ అధ్యక్షులు మేకల వలరాజు యాదవ్ మాజీ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ రెడ్డి సీతయ్యట్ల మాజీ సర్పంచులుడి. చలమయ్య ఆళ్ల నాసర్ రెడ్డి అల్లు రెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, కె.ఏడుకొండలు, పలు గ్రామాల మాజీ ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో మండల కేంద్రమైన త్రిపురాంతకంలో మోటారు వాహనాలపై మోటారు సైకిళ్లపై పెద్ద ఎత్తున జై తెలుగుదేశం అంటూ ప్రదర్శన చేసుకుంటూ త్రిపురాంతకం ఆర్యవైశ్య అన్నదాన సత్రం వద్దకు చేరుకున్నారు. అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ బలాన్ని రుజువు చేసుకునేందుకు భారీ ఎత్తున ఈ ర్యాలీ చేయడం విశేషం.

## అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- అర్చక సమైక్య ఆత్మీయ సమావేశంలో హనిమి రెడ్డి**



అద్దంకి, మేజర్ న్యూస్: అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్ ఆర్సిపి అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమి రెడ్డి అన్నారు. సింగరకొండ వద్ద గల టిటిడి కళ్యాణ మండపం నందు అర్చన సమైక్య ఆత్మీయ సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ముందుగా సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఇంచార్జ్ మాట్లాడుతూ అర్చకులకు ఎటువంటి సమస్య ఎదురైనా నేరుగా తనకు ఫోన్ చేసి సమాచారం తెలపవచ్చన్నారు. ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటానని, ఎప్పుడు ఫోన్ చేసిన పలుకుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారానికి హాజరుకావాలని జంకెకు ఆహ్వానం



మార్కాపురం, మేజర్‌న్యూస్: త్రిపురాంతకం దేవస్థానం చైర్మన్‌గా ఈ నెల 11వ తేదీన పదవీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలని వైకాపా జిల్లా అధ్యక్షులు, మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డికి త్రిపురాంతకం దేవస్థానం చైర్మన్‌గా నియమింపబడిన ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు ఆహ్వాన పత్రికను అందచేశారు.

## వికలాంగులకు ట్రై సైకిల్ అందచేత



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ పరిధిలో వైకాపా ఇంచార్జి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారాని ప్రారంభించారు. ఆ వార్డు ప్రచారంలో ఇరువురు వికలాంగుల తమకు ట్రై సైకిల్ కావాలని అడగగా వెంటనే శివ ప్రసాద్ రెడ్డి స్పందించి అందచేస్తామని హామీ ఇచ్చారు. నాగులరీ శ్రీను, ఇట్ల చెంచు బాబుకు 1వార్డు కౌన్సిలర్ మోహన్ బాబు ద్వారా శివ ప్రసాద్ రెడ్డి అందచేశారు.

## 4వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహణ

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 4 వార్డులో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. వైసిపి ప్రభుత్వంలో 72 పథకాలు రద్దు చేశారు. ఈ ప్రభుత్వంలో కార్పొరేషన్ ద్వారా ఒక్కరికైనా రుణం అందించారా ? ఇది ప్రజా వ్యతిరేక ప్రభుత్వం. జగన్మోహన్ రెడ్డిని గద్దె దించకపోతే భావితరాలకు భవిష్యత్తు ఉండదు అన్నారు. జగన్ పొద్దున లేస్తే చెప్పేవన్నీ



పచ్చి అబద్ధాలే. సంపూర్ణ మధ్యపాన నిషేధం చేసిన తర్వాతే మళ్ళీ ఓట్లు అడుగుతానని జగన్మోహన్ రెడ్డి ఆనాడు చెప్పారు. మరి మద్యనిషేధం చేశారా ? ఏ మొహం పెట్టుకొని ఇప్పుడు ఓట్లు అడుగుతారు అని ప్రశ్నించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలుగుదేశం, జనసేన పార్టీల కూటమి భారీ మెజారిటీతో అధికారం చేజిక్కించుకుంటుంది పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే కందుకూరు అభివృద్ధి బాగా జరిగింది. ఇప్పుడున్న నాయకులు దోచుకోవడానికి ప్రాధాన్యం ఇచ్చారు తప్ప ప్రజలకు మేలు చేయలేదు. స్థానిక ఎమ్మెల్యే పై వ్యతిరేకత ఏ స్థాయిలో ఉందో, ప్రతి ఇంటికి వెళ్ళినప్పుడు అర్థమవుతుంది. ఈసారి కందుకూరులో తెలుగుదేశం పార్టీ విజయం పక్కా అని నన్ను మీ బిడ్డ లాగా ఆశీర్వదించాలనికోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, షేక్ రఫీ, షేక్ సలాం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలనూతన డైరెక్టర్ మీర్జా మహమ్మద్ మసూద్ అలీభేగ్

మార్కాపురం, మేజర్ న్యూస్: ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలకు నూతన డైరెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.షంషిర్ అలీభేగ్ కుమారుడు మీర్జా మహమ్మద్ మసూద్ అలీ భేగ్ పరిచయ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్ అధ్యక్షతన సోమవారం స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల లో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్ మాట్లాడుతూ మసూద్ సత్ప్రవర్తన, క్రమశిక్షణ, ఉన్నత భావాలకు, నైతిక విలువలతో పెరిగారని, అంతే కాకుండా లండన్ లో ఉన్నత విద్యను పూర్తి చేసుకుని



రావడం, అలాగే వెంటనే కళాశాలకు డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం శుభ పరిణామమని కొనియాడారు. పురోగమనంలో ప్రయాణిస్తున్న కళాశాల మసూద్ రాకతో మరింత పురోభివృద్ధితో, అత్యుత్తమ ప్రమాణాలతో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్ అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషిర్ అలీ భేగ్ మాట్లాడుతూ వెనుక బడిన పశ్చిమ ప్రాంతంలో విద్యా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నాడు స్థాపించిన కళాశాల ఎన్నో మైళ్ళు దాటి ఉన్నత స్థితికి చేరుకుందని అన్నారు. కళాశాల అభివృద్ధిలో ప్రిన్సిపాల్,ఫ్యాకల్టీ,సిబ్బంది సేవలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు.

నూతన డైరెక్టర్ మసూద్ కు సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ ఎం. షంషిర్ అలీభేగ్ సిబ్బందిని కోరారు. నూతన డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ మసూద్ అలీ భేగ్ మాట్లాడుతూ డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించిన తండ్రి గారైన అలీ భేగ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి కళాశాలను తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని, అందుకు మీ సహకారం ఎంతైనా అవసరం అని అన్నారు. ఉన్నత విలువలతో, అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో కళాశాల పేరు ప్రతిష్టలు పెంపొందించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన డైరెక్టర్ మసూద్ కు అభినందనలు తెలిపారు.

## ఇళ్ల స్థలాలంటూ భరోసా పత్రాలు ఇస్తున్నారు

### అన్నవరప్పాడులో పర్యటించిన 80వ రోజు జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 15వ డివిజన్‌లో జనచైతన్య యాత్ర కొనసాగింది. డివిజన్ అధ్య క్షులు, ఉపాధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, ఉంగరాల సాయి ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసు కోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 80వరోజు డివిజన్ పరిధిలోని అన్నవరప్పాడులో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజానీకం జనసేన నాయకులతో మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పి కేవలం భరోసా పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని,పత్రికా ప్రకటనల్లో మాత్రమే అంతమందికి ఇస్తామని ఇంతమందికి ఇస్తామని స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతున్నారని, ఆచరణలో మాత్రం ఒక అడుగు ముందుకు పోవడం లేదని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే లాగా ఉందని, ఆకారణంగా మాపెన్షన్లు కూడా తొలగించారని జనసేన నాయకులు ముందు ప్రజానీకం తెలియజేశారు. రాబోయే రోజుల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఏర్పాటు కాబోయే ప్రభు త్వంలో మీ ప్రాంత అభివృద్ధికి పాటుపడతామని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, మొహమ్మద్ యూనిస్, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, మాదాసు సాయి నాయుడు, ఒంగోలు నగర సంయుక్త కార్యదర్శి ఉంగరాల వాసు,28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు చెన్ను నరేష్, వీర మహిళలు అనూష, మర్రిపూడి మాధవి, అంజలి, జనసేన నాయకులు ఎల్లటూరి నరేష్, ఎల్లటూరి సురేష్, ఎల్లటూరి నాగరాజు, వినుకొండ అనిల్, ప్రసాద్, సాయి కృష్ణ, అవినాష్ నాయుడు, కిరణ్ శనగల, బాలాజీ ఎల్లటూరి, మధు సిద్దవరపు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

### అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్





బల్లికురవ, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం బల్లికురవ మండలం కొప్పెరపాడు గ్రామానికి చెందిన వైకాపా శ్రేణులు యర్రా కోటేశ్వరరావు (ముసలయ్య) గుంజి జీవరత్నం ఎంపీటీసీ, బొంతా మరియబాబు, బోంతు రామయ్య, బొంతు చిన్న, బొంతా యశ్రయ్య తదితరులు అడ్డరోడ్డు అతిథి గృహంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే మన రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని తెలుగుదేశంపార్టీ విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబన సంకల్పంతో చంద్ర బాబు డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుడితే,జగన్ రెడ్డి నిర్వీర్యం చేశాడని సంక్షేమ పథకాలను అక్కచెల్లెమ్మల ఓట్లకు వాడుకొని,అవసరం తీరాక కోతలు కోశాడని అన్నారు. టీడీపీ ప్రభుత్వంతో పోలిస్తే ఆసరా పేరుతో ఆర్థిక సాయంలోనూ, లబ్ధిదారుల సంఖ్యలోనే జగన్ కోత పెట్టాడు. కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళల్లో, కేవలం 79లక్షల మందికే ఆసరా సాయం అందించాడు. జగన్ చేసిన అప్పులు రూ.13వేలకోట్లు.. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.10లక్షల కోట్లు.. మొత్తం రూ.23లక్షల కోట్ల సొమ్ములో మహిళలకు ఇచ్చిన సొమ్మెంతో జగన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రూ.23లక్షల కోట్లలో జగన్ రెడ్డి బటన్ నొక్కుడుతో పేదలకు ఇచ్చింది రూ.2.48 లక్షల కోట్లు అయితే, మిగిలిన సొమ్ము బెంగుళూరు ప్యాలెస్‌కు పోయిందా? అని ధ్వజమెత్తారు.

**సున్నావడ్డీకి మంగళం పాడాడు....**

డ్వాక్రా మహిళలకు సున్నావడ్డీకే రుణాలు ఇస్తానన్న హామీని కూడా జగన్‌రెడ్డి విస్మరిం చాడు. కేంద్రప్రభుత్వం ఇచ్చే సున్నావడ్డీతో సరిపెట్టి, ఏపీ ప్రభుత్వం నుంచి పైసా కూడా సాయం అందించకుండా సున్నావడ్డీ రుణాల హామీకి మంగళం పాడాడని అన్నారు. జగన్ రెడ్డి ఇప్పటివరకు చేసిన అప్పులు రూ.13లక్షల కోట్లు ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం రూ.10లక్షల కోట్లు. మొత్తం రూ.23లక్షల కోట్లలో జగన్ రెడ్డి ఈనాలుగున్నరేళ్లలో మహిళలకు ఇచ్చిన సొమ్మె ంత వారికి ఇస్తుంది గోరంత అయితే వారి నుంచి దోచేస్తున్నది కొండంతఅని చెప్పారు.ప్రతి మహిళా జరుగుతున్న దోపిడీని గ్రహించాలని అన్నారు.

**పింఛన్ల చెల్లింపులోనూ వంచనే..**

సామాజిక పింఛన్ల చెల్లింపులో కూడా జగన్ రెడ్డి వృద్ధులు, వికలాంగులు, వితంతువుల్ని మోసగించాడు. చంద్రబాబు రూ.200ల పింఛన్ ను రూ.2వేలకు పెంచితే, జగన్ రెడ్డి అధికారంలోకి రాగానే రూ.3వేలు ఇస్తానని నాలుగున్నరేళ్ల తర్వాత చివరిదశలో జనవరి నెలలో రూ.3వేలు ఇచ్చాడు. పింఛన్ లబ్ధిదారుల్లో కూడా కోతపెట్టాడని ఆగ్రహం వ్యక్తంచేశారు.విడతలవారీగా పింఛన్లు పెంచుతానని చెప్పి, ఐదేళ్లలో ఒక్కో లబ్ధిదారుడికి రూ.30వేలు ఎగ్గొట్టాడన్నది వాస్తవం కాదా అని అన్నారు. 2014లో టీడీపీ ప్రభుత్వం వచ్చేనాటికి రాష్ట్రంలో 34లక్షల మంది పింఛన్ పొందేవా రుంటే, చంద్రబాబు 2018 నాటికి ఆ సంఖ్యను 56 లక్షలకు పెంచాడని అన్నారు. జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో పెంచిన పింఛన్ లబ్ధిదారుల సంఖ్య కేవలం 7లక్షలు మాత్రమే. చంద్రబాబు ఐదేళ్లలో 22లక్షల మందికి అదనంగా పింఛన్లు ఇచ్చాడు. వృద్ధులు, వితంతువులు, వికలాం గులతో పాటు, చర్మ కారులు, డప్పుకళాకారులు, ఒంటరి మహిళలు, హిజ్రాలకు కూడా చంద్ర బాబు పింఛన్లు అందించి దన్నుగా నిలిచారన్నారు.

## బీసీ కార్పొరేషన్ ఈడిగా అర్జున్ నాయక్ బాధ్యతలు

### – పుష్పగుచ్చాలతో ఉద్యోగులు అభినందనలు –



ఒంగోలు, మేజర్‌న్యూస్: బీసీ కార్పొరేషన్ ఈడిగా కె. అర్జున్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఎస్సీ కార్పొరేషన్ ఈడిగా కొనసాగుతున్నారు. బీసీ కార్పొరేషన్ ఈడిగా అదనపు బాధ్యతలను ప్రభుత్వం కేటాయించింది. ఈ క్రమంలో బాధ్యతలు చేపట్టిన అర్జున్ నాయక్‌కు ఉద్యోగులు పుష్ప గుచ్చాలతో అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఈవో ఎండ్లూరి చిట్టిబాబు, ఉద్యోగులు ఉన్నారు.

## 20 రోజులుగా త్రాగునీరు లేక గ్రామ ప్రజలు విలవిల

### చోద్యం చూస్తున్న అధికారులు– పట్టించుకోని పాలకులు



బెస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలం, సలకలవీడు గ్రామంలోని ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. గ్రామంలోని వాటర్ ట్యాంకర్ కు నీటిని అందించే పంపు మోటారు గత 20రోజుల క్రితం చెడిపోవటంతో త్రాగునీరు లేక గ్రామ ప్రజలు తీవ్ర సమస్య ఎదుర్కొనుచున్నారు. మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని, ఇక అధికార పాలకులు మాత్రం పంచాయతీలో నిధులు లేవంటూ సమాధానం చెప్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుచున్నారు.

## అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమమే టిడిపి, జనసేన పార్టీ ధ్యేయం:వేగేశన



బాపట్ల మేజర్‌న్యూస్: జాతీయ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ సంయుక్తంగా ఇంటింటికి తెలుగుదేశం మీ మాట - నా బాట కార్యక్రమం బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల మండలం కొండుబోట్లవారి పాలెం,భేతపూడి గ్రామం బాపట్ల పట్టణము సూర్యలంకరోడ్డు లో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులతో కలిసి వెళ్లి టిడిపి,జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టో ను మహిళామణులకు వివరించారు.అనంతరం తన గురించి వివరించే పుస్తకం, చీర, చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి తోపాటు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవలు అందించేందుకు తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ కలసి ముందుకు వస్తున్నామన్నారు. జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారా యణ మాట్లాడుతూ రాష్ట్రము ప్రగతి పదంలో పయనించాలి అంటే జనసేన టిడిపి తోనే సాధ్యమని అన్నారు.అవినీతిపరుడు అయిన స్థానిక ఎమ్మెల్యేను ఓడించే దిశగా జనసేన, టిడిపి పార్టీ లు కలసి పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీపతి కుటుంబం కాంగ్రెస్‌కే అంకితం

### రెండో సారి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీపతి సతీష్‌కు అవకాశం

### హై కమాండ్ ఉత్తర్వులు, అభినందనలు వెల్లువ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మరోసారి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా శ్రీపతి సతీష్‌కి హై కమాండ్ అవకాశం కల్పించింది. అధికార ప్రతినిధిగా మరోసారి కొనసాగిస్తూ ఉత్తర్వులను విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి, ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్ ఆదేశాల మేరకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ మరొకసారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సోషల్ మీడియా చైర్మన్ మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి పత్రికా ముఖంగా సతీష్ నియామకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తో శ్రీపతి కుటుంబం విడదీయలేని బంధం ఉందన్నారు. 46 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ శ్రీపతి కుటుంబం వెన్నుదన్నుగా నిలుస్తూ వస్తుందన్నారు. మా కష్టాన్ని గుర్తించి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తున్న పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తాను ఎన్ఎస్‌యుఐ ప్రొఫెషనల్ స్టూడెంట్స్ జిల్లా చైర్మన్‌గా, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలవడం జరిగిందన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నా పనితనానికి మెచ్చి యువజన కాంగ్రెస్ నేషనల్ జన సేవక్ అవార్డు రావడం జరిగిందన్నారు. మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్, గిడుగు రుద్రరాజు కమిటీలలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా వ్యవహరించాననీ, ఇప్పుడు పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కమిటీలో మళ్లీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నన్ను నియమించడం చెప్పలేని ఆనందంగా ఉందన్నారు. నాకు పదవీ రావడానికి సహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన ఎస్ఐగా బ్రహ్మానాయుడు బాధ్యతలు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నాగులుప్పలపాడు నూతన ఎస్సైగా బ్రహ్మ నాయుడు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలల్లో భాగంగా కొనకనమెట్ల నుండి నాగులుప్పలపాడు వచ్చినట్లు ఎస్సై బ్రహ్మ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆర్టీసీ బస్సు ఆటో ఢీ - ఒకరు మృతి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఆర్టీసీ బస్సు నంద్యాలకి వెళ్తున్న క్రమంలో ఆటోను ఢీకొనడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందిన వ్యక్తి మార్కాపురం చెందిన వ్యక్తిగా గుర్తించారు. బేస్తవారిపేట ఎస్సై నరసింహ రావు సంఘటన స్థలానికి చేరుకొని మృతుదేహాన్ని శవ పరీక్షల కోసం కంభం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలండర్‌లు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలండర్‌లు విలేఖరులకు పంపిణీ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎం.వి రమణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారి జయ ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## ప్రకృతి వ్యవసాయంతోనే ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం



బల్లికురవ, మేజర్‌న్యూస్: సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లుతో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ సిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ నుండి డిపియల్‌యం మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా పండు ఇచ్చినటువంటి ఆహారానికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఈ ఆహారం తినడం వల్ల ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రధాన పంటతో పాటు అంతర పంటలతో ఆదాయం పొందడం,పంట సాగుకు అయ్యే ఖర్చు తగ్గుతుంది అన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానం వల్ల నేల, నీరు, గాలి అన్ని కూడా కలుషితం కాకుండా సహజ సిద్ధంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏఒ కుమారి, మండల ఎంపిపి బడుగు శ్రీలక్ష్మి, ఇఓఆర్డి సుమతి, ప్రకృతి వ్యవసాయ శాఖ ఏల్ 1 కల్పన ఏల్ 2లు నాగాంజలి, వెంకట్రావు, మండల ఐసి ఆర్పీలు కె.శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోగా కేఎస్ చక్రవర్తి బాధ్యతలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ పనిచేస్తున్న ఎమ్మార్వో ఉష బదిలీ అయింది. ఇక్కడకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కేఎస్ చక్రవర్తి జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ఈ మండలం ఎమ్మార్వోగా రావడం జరిగిందని ఆయన సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ కేఎస్ చక్రవర్తికి కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో పల్నాడు జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు ఈ మండలం ఎంఆర్‌గా రావడం జరిగిందని ఆయన సందర్భంగా తెలిపారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పడు మడమ తిప్పడు



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మాట తప్పడు మడమ తిప్పడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద సోమవారం నిర్వహించినవైయస్ ఆర్ ఆసరా 4 వ విడత సభలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మన పిల్లలకు మేనమామగా మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిమీ పిల్లలను బడికి పంపించండి నేను మీ పిల్లలకు మేనమామ గా ఉంటాను చదువుకునే ప్రతి విద్యార్థి తల్లి బ్యాంక్ అకౌంట్లో అమ్మ ఒడి పథకం ద్వారా పదిహేను వేల రూపాయల నగదును జమ చేయడం జరిగిందన్నారు. ఆరోజు పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిమీ అందరికి నేనున్నానని హామీ ఇచ్చారు డ్వాక్రా స్వయం సహాయక సంఘాలకు 4 విడత ఆరు కోట్ల ముప్పై మూడు లక్షల నాలుగు వేల రూపాయలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి వాలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల ముంగిట్లోకి పథకాలను అందజేశారు.కులం చూడలేదు మతం చూడలేదు అర్హత ప్రమాణికంగా తీసుకొని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఒక ఓటును మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరో ఓటునుకోన రఘుపతి వేసి మంత్రిగా చేయాలని ఆకాంక్షించారు.మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మ రాజుమాట్లాడుతూగాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాలను తీసుకొచ్చి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిగాంధీజీ కన్న కల నెరవేరుస్తున్నారనిఅన్నారు. ప్రతి ఒక్కరికి సొంత ఇంటికి కల నెరవేర్చాలని ఇళ్ల స్థలాలు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర చరిత్రలోనే ఒక అధ్యాయంగా తిరగరాసారని తెలిపారు. ఇల్లు పట్టాలు రిజిస్ట్రేషన్ కూడా జగనన్న ఉచితంగా చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పాఠశాల ఇంగ్లీషుమీడియం తీసుకొని వచ్చారు.వైద్య కోసం గుంటూరుఇతర పట్టణాలు నగరాల్లో వెళ్లి వారముకానీ ఇప్పుడు మన గ్రామంలో వైద్య శాలలు నిర్మించారు.ఎల్లో మీడియాను నమ్మవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలోఈఓపిఆర్డి కొల్లిపర్ల పద్మజ, ఏపిఎం సంతోష్ కుమార్, ఎంపీపీ షేక్ బాజీ,వైస్ ఎంపీపీ దెందుకూరి సీత రామరాజు, కంఠం అనూష ప్రసన్న రాజు,మంతెన గంగరాజు,కూసం పూడి దేవేందర్ రాజు, మండే విజయ్ కుమార్, బడుగు ప్రకాష్ ,ఉయ్యూరు లీల శ్రీనివాస్ రెడ్డి,హుస్సేన్, శ్యామల నాగిరెడ్డి, చేబ్రోలు కృపానందం,దొబ్బకూటి మాధవరావు,ఎనుముల శివపార్వతి, అశ్విని రెడ్డి ,బోలగాని అరుణ్ కుమారి, ఉప్పు చెంచులక్ష్మి, కృష్ణకుమారి, యానిమేటర్లు వివిధ గ్రామాల డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాగుంట రాఘవరెడ్డిని కలిసిన మండల నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు, యువనేత మాగుంట రాఘవరెడ్డిని ఆదివారం పలువురు మండల వైసీపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలో గతంలో దివంగత నేత మాగుంట సుబ్బరామిరెడ్డి స్థాపించిన యంయస్‌ఆర్ జూనియర్ కళాశాల గత కొన్ని సంవత్సరాలుగా మూసివేశారని సామాన్య విద్యార్థులకు ఆర్థికస్థోమత లేక పదవతరగతి తరవాత చదువు మానివేస్తున్నారని గతంలో యంయస్‌ఆర్ జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధరంగాల్లో స్థిరపడి ఉన్నారని వెనుకబడిన మండలాన్ని దృష్టిలో పెట్టుకొని సామాన్య విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుకునే విధంగా కళాశాలను పునఃప్రారంభించాలని తెలిపారు. ఈ సందర్భంగా మాగుంట రాఘవరెడ్డిని కలిసినవారిలో మండల వైసీపి అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వైసీపి జిల్లాకార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, మండల వైసీపి సీనియర్ నాయకులు మిరియం వెంకటేశ్వర్లు, వైసీపి జిల్లాకార్మిక సంఘం అధ్యక్షుడు మేకలబాలు, సర్పంచుల సంఘం జిల్లాకార్యదర్శి బొట్లా చిరంజీవి, అగ్రహారం సర్పంచ్ చీర్లదిన్నే రాధ లక్ష్మీనారాయణ, మండల వైసీపి యూత్ అధ్యక్షుడు బి.రమణయ్య, సంగిశెట్టి బ్రదర్స్, తోట బ్రదర్స్, పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## మున్సిపాలిటీ కమిషనర్‌గా కె.డానియల్ జోసఫ్ బాధ్యతలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా కే.డానియేలు జోసఫ్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ రెవెన్యూ అధికారిగా పనిచేస్తు కనిగిరి కమిషనర్‌గా బదిలీ అయ్యారు. నూతన కనిగిరి మున్సిపాలిటీ కమిషనర్ కే.డానియల్ జోసఫ్ కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు ప్రజా ప్రతినిధులు శాలువాతో పూలమాలతో ఘనంగా సన్మానించి పాలక సిబ్బందితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్ కృషి చేయాలని కోరారు. కమిషనర్ డానియెల్ జోసఫ్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం రెవెన్యూ ఆదాయంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజా ప్రతినిధులతో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా పని చేస్తానన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అందరూ సంపూర్ణంగా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్, దేవకీ రాజీవ్, రిజ్వాన ఖాలక్, వెంకటేశ్వర్లు, మురళి, అబ్రహం లింకన్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు మన తెలుగుదేశంలో జయంత్ బాబు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రాచవారిపాలెం గ్రామంలో సోమవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు ఆధ్వర్యంలో మన ఊరు మన తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో జయంత్ బాబు గ్రామ తెలుగుదేశం పార్టీ అభిమానులతో, నాయకులతో, కార్యకర్తలతో, రేపు జరగబోవు ఎన్నికలలో పార్టీని ఏ విధంగా ముందుకు తీసుకు పోవాలని చర్చించి మాట్లాడటం జరిగింది. రేపు ఎన్నికల్లో అందర్నీ కలుపుకొని పోయి తెలుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. రాచవారిపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు జరిగిన మంచి గురించి అం దరికి వివరించాలని గ్రామ నాయకులను, కార్యకర్తలను, తెలుగుదేశం పార్టీ అభిమానులను కోరారు.బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రము కూడా నిర్వహించారు. మహిళా శక్తి, అన్నదాత, ప్రత్యేక బిసి రక్షణ చట్టం, తల్లికి వందనము పథకాల గురించి, పెన్షన్ వివిధ కారణాలు వలన అందుకోలేని వృద్ధులకు మూడు నెలలకి ఒకసారి కుడా పూర్తి మొత్తము చెల్లిస్తారుఅని తెలిపారు. విద్యుత్ చార్జీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని అర్థం కానీ బిల్లలతో యూనిట్ సరాసరి 8 రూపాయలు వసూలు చేస్తున్న ఈ బాదుడే బాదుడు ప్రభుత్వాన్ని ఓటుతో బుద్దిచెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అడ్డాల ఫణి, క్లస్టర్ ఇంచార్జి దేవభక్తుని ప్రసాద రావు, యూనిట్ ఇంచార్జి రావి ఉమామహేశ్వర రావు, మండవ గోపి చంద్, చింతల శ్రీనివాసరావు, బూత్ ఇన్చార్జిస్ స్వయంపు శ్రీనివాసరావు, రావి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రావూరి శ్రీరామ మూర్తి, పవన్, మధుసూదన్, గుంజి అబ్బులు, ఎద్దు సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన తహశీల్దార్‌గా భవాని శంకర్ బాధ్యతలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల తహ సిల్దారుగా ఎం.భవాని శంకర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సం దర్భంగా డిప్యూటీ తహసిల్దార్, సీనియర్ అసిస్టెంట్, కార్యాలయ సిబ్బంది తాసి ల్దార్‌కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన తాహసిల్దార్ రజనీకు మారి పలనాడు జిల్లా దుర్గి మండలానికి బదిలీ అయ్యారు.

## రెండో వార్డులో బూచేపల్లి ఎన్నికలు ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నగర పంచాయతీ పరిధిలోని రెండో వార్డులో బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి సందిరెడ్డి నరేంద్ర రెడ్డి తెలిపారు. రెండో వార్డు లోని కొత్త పాలెంలో మన దర్శి మన శివన్న కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పాల్గొంటారని తెలిపారు. వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

## దర్శిలో 223685 ఓట్లు

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో 2,23,685 ఓట్లు ఉన్నాయని ఈ.ఆర్.ఓ యం.వి.ఎస్ లోకేశ్వరరావు తెలిపారు. నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నేతలు, పోలీస్, రెవిన్యూ అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురుంచి అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవిన్యూ, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# మైక్రో కంట్రోలర్ రూపకల్పన పై ప్రకాశంలో వర్క్ షాప్





కందుకూరు, మేజర్‌న్యూస్: ఆర్డినో ప్రోగ్రామింగ్ లాంగ్వేజి పారిశ్రామిక-హోమ్ అప్లయన్స్ లలో వినియోగించే మైక్రో కంట్రోలర్ బోర్డులకు రూపకల్పనకు ఉపయోగపడుతుందని ఏపీ స్కిల్ డెవలప్మెంట్ శిక్షకులు బి.మహిందర్ వెల్లడించారు. ఏ.పీ.ఎస్.డి.సి ద్వారా ఎన్నో ఆధునిక కోర్సుల శిక్షణకు అవకాశాలు ఉన్నాయన్నారు. గ్లోబల్ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉండే కోర్సులు వాటిలో ఉన్నాయన్నారు.సోమవారం ప్రారంభమైన వర్క్ షాపు వారం రోజులు ప్రయోగాత్మకంగా బోధన ఉంటుందని అభయమిచ్చారు. కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ సమర్థత,చిత్తశుద్ధి, నైపుణ్యం ఉన్నవారికి ఉద్యోగాల కొరత సమస్య లేదని స్పష్టం చేశారు. అకడ మిక్స్ లో ఉన్నత మార్కులు ఉన్న వారు కూడా నైపుణ్యాల కొరతే లోపమై ఇంటర్వ్యూలు ఎదుర్కోవడంలో విఫలమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాల నిర్వహించే వర్క్ షాప్ ల ద్వార నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, ప్రాథమిక అంశాల పట్ల పట్టు సాధిస్తే పారిశ్రామిక రంగంలో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు అని చెప్పారు. నైపుణ్యాలు ఉన్న ప్రతి విద్యార్థి ఉద్యోగం పొందేలా ప్రతి సంవత్సరం తమ కళాశాల క్యాంపస్ రిక్రూట్మెంట్ ను నిర్వహిస్తుందన్నారు. ఈ వర్క్ షాప్ ను ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ థర్డ్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించనున్నారు. వర్క్ షాప్ నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం బి.మహీధర ను స్కిల్ రిసోర్స్ పర్సన్ గా నియమించింది. వర్క్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రవికుమార్, ఈసీఈ విభాగ అధ్యాపకులు డాక్టర్ కె. హనుమంతరావు, ఐ. రామకోటేశ్వరరావు, యన్.శ్రీహరి, యస్.మాధవ, జి. సురేష్, యస్. కె మస్తాన్ వలి మరియు కిషోర్ కృష్ణ లు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణ అక్రమంపై తహసీల్దార్ విచారణ

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వెలుగువారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(ఏఏ) ఆవరణములోని ఆక్రమణలను తొలగించాలని మూడు నెలల క్రితం ప్రకాశం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ తాళ్లూరు మండల ఎమ్మార్వో, ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం పత్రికలలో వచ్చిన వార్తల ప్రకారం ఎమ్మార్వో, మండల విద్యాశాఖ అధికారి గతంలో పాఠశాలను సందర్శించడం జరిగింది. గ్రామపంచాయతీ సెక్రటరీ ఆక్రమణదారులకు రెండు నెలల క్రితం నోటీసులు జారీ చేసి యున్నారు. నెల రోజుల క్రితం



ఆక్రమణలను నిర్ధారిస్తూ రెవెన్యూ సిబ్బంది ముగ్గు పోయడం జరిగింది. ఆక్రమణదారులు ఆక్రమణలను తొలగించనందువలన సోమవారం మండల తహశిల్దార్ కె.వి.ప్రసాద్ వారి సిబ్బందితో పాఠశాలను సందర్శించి ఆక్రమణలను మూడు రోజులలో తొలగిస్తామని ఆక్రమణదారుల నుండి లిఖితపూర్వకంగా వ్రాయించుకోవడం జరిగింది. కార్యక్రమంలో మండల తహసీల్దార్ కెవి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అమల, వీఆర్వో రమణారెడ్డి, మహిళా పోలీస్ త్రివేణి, గ్రామ వీఏఓలు ఆదాం, బాలయ్య, గ్రామ పెద్దలు, ఆక్రమణదారులు పాల్గొన్నారు.

## డిఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు డిఎస్పీగా ఆముదాల శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల విధులలోభాగంగా ఇక్కడపనిచేస్తున్న రామచంద్రను బదిలీచేసి శ్రీనివాసరావును నియమిం చారు. బాధ్యతలు స్వీకరించిన డిఎస్పీని వైకాపా నాయకులు షేక్ రఫీ, రహీం, అయ్యన్న,గంగిరెడ్డి తదితరులు



కలిసి పుష్పగుచ్ఛంఅందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంఆర్ఓ ప్రభాకర్‌కు మంచి గుర్తింపు దక్కింది

చీరాల, మేజర్‌న్యూస్: తహశీల్దార్‌గా మండలానికి విశేష సేవలందించిన ప్రభాకర్‌రావు కు మంచి గుర్తింపు దక్కిందని డీఎస్పీ ప్రసాద్‌రావు ప్రశంసించారు. చీరాల నుంచి పల్నాడు జిల్లాకు బదిలీ అయిన తహశీల్దార్ ప్రభాకర్‌రావు దంపతులకు సోమవారం స్థానిక మండల రెవిన్యూ కార్యాలయం వద్ద అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రభాకర్‌రావు దంపతులకు పుష్ప గుచ్చాలు అందజేసి, పూల మాలలు వేసి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను



బహూకరించారు. సన్మాన సభకు ముఖ్య అతిధిగా హాజరైన డీఎస్పీ ప్రసాద్‌రావు మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసిన ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపు వస్తుందని అనడానికి నిదర్శనం తహశీల్దార్ ప్రభాకర్‌రావేనని కొనియాడారు. తహశీల్దార్ ప్రభాకర్‌రావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె నేతాజి, సీఐలు శేషగిరిరావు, సోమశేఖర్, డీటీ సురేష్‌బాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## 10న జానపదాలు - జ్ఞాన పదాలు గ్రంథావిష్కరణ

అద్దంకి, మేజర్‌న్యూస్: జానపదాలు - జ్ఞాన పదాలు గ్రంథావిష్కరణ కార్యక్రమం ఈనెల 10వ తేదీన వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపం (గీతా మందిరం) నందు జరుగు తుందని పుస్తక రచయిత జ్యోతి చంద్రమౌళి తెలిపారు. పట్టణంలోని మెయిన్ రోడ్డు



నందు గల ప్రియదర్శిని ఫర్నిచర్ షాప్ వద్ద కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. జానపద కళా పీఠం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ యు దేవపాలన, ప్రముఖ సాహితీ విశ్లేషకులు అన్నమనేని వెంకట్రావు, మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు, చెన్నుపాటి రామాంజనేయులు, వారణాసి రఘురామ శర్మ, దాస భారతీయ జనపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రూరల్ సిఐ సోమయ్యను కలిసిన బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని గిద్దలూరు రూరల్ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వై.వి. సోమయ్యని గిద్దలూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా బీజేపీ




అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ బీజేపీ మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె.ఖాదర్ వలీ, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు ఆలపాటి సాయి చరణ్, పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి మునగ నూరి రామకృష్ణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చా ఇంఛార్జి బండారు జయ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. గిద్దలూరు రూరల్ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్ శివకుమార్ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు పూర్తి కృషి చేస్తానని అన్నారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన



ఎస్సై శివకుమార్ విలేకర్లతో మాట్లాడారు. వీఆర్‌లో ఉన్న తనను ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై చీరాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శివకుమార్‌ను సిబ్బంది పుష్ప గుచ్చాలు అందజేసి, సాధరంగా ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీని బలోపేతం చేయాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బీజేపీ ఆఫీస్ రాచర్ల రోడ్‌లో గల ఆఫీస్ నందు గిద్దలూరు పట్టణ, రూరల్ ఎస్సీ మోర్చ కమిటీలు నియామకం కోసం వివిధ స్థాయి బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి



మట్టేమల్ల పుల్లయ్య, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, గిద్దలూరు పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎంవి రమణ, నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్ పాల్గొనడం జరిగింది. రాబోయే 2024 ఎన్నికలలో అన్ని మోర్చాలు పాత్ర చాలా ముఖ్యం నూతన ఎస్సీ మోర్చా కమిటీలు బీజేపీ విజయంలో ముఖ్య భూమిక పోషించాలని కోరారు.

## జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సంతనూతల పాడులో సోమ వారం జనసేన పార్టీ కార్యాల యంను జనసేన పార్టీ ఎస్ఎన్‌పాడు నియోజక వర్గ సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు(బాబు) ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తామని జనసేనపార్టీ శ్రేణులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు మండల అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, చీమకుర్తి మండల అధ్యక్షులు శివ ప్రసాద్, జనసేన పార్టీ యువ నాయకులు గడ్డం ఏడుకొండలు, పోతంశెట్టి శివ, రంగయ్య ,పెంట్యాల కోటేశ్వర రావు,వట్టెం సురేష్,షేక్ కాజా వలి, సైదావలి, బ్రహ్మయ్య, గని, దమ్ము సురేష్, తిరుమల శెట్టి చిరంజీవి, సత్య నారాయణ, డి.నాగరాజు, కందుకూరి వాసు, పేర్లమిట్ట శ్రీనివాస్, మోహన్, చిరంజీవి, రాము, మేకల పూర్ణ, అవినాష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌గా మీరావలి బాధ్యతలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల నూతన తహసిల్దార్‌గా ఎస్.కె.మీరావలి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల విధి నిర్వహణలో భాగంగా నెల్లూరు జిల్లా కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో డిఏవోగా పనిచేస్తూ బదిలీపై సంతనూతలపాడుకు వచ్చారు. ఇక్కడ ఇంచార్జ్ తహసిల్దార్‌గా పనిచేస్తున్న మధుసూదనరావు గుంటూరు జిల్లాకు బదిలీపై వెళ్లారు. తహసిల్దార్ మీరావలిని డిటి శాంతి, రీసర్వే డిటి



రాజ్యలక్ష్మి, వీఆర్వోలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మీరావలి తన సిబ్బందితో మాట్లాడుతూ విధుల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సక్రమంగా హాజరుకావాలని ఎలాంటి పెండింగ్ వర్క్ లేకుండా చూడాలని జగనన్న కాలనీ ఇళ్లకు సంబంధించిన సర్టిఫికెట్లన్నీ ఎంక్వైరీ చేసి రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు.

## నూతన ఎంపీడీవోగా శ్రీహరి బాధ్యతలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు మండల నూతన ఎంపీడీవోగా ఎం.శ్రీహరి సోమవారం బాధ్యతలు పట్టారు. నెల్లూరు జిల్లా కోవూరు ఎంపీడీవోగా పనిచేస్తూ శ్రీహరి బదిలీపై సంతనూతల పాడుకు వచ్చారు. ఈ సందర్భంగా యుఓఆర్డి జి.రామకృష్ణ, పిఆర్ఏఈ పి.రవి బాబు, పంచాయతీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది



నూతన ఎంపీడీవో ఎం.శ్రీహరిని కలిసి పుష్పం గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి తన విధి నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావు ఇవ్వకుండా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: మధ్యాహ్న భోజన పథక కార్మికుల జిల్లా కార్యదర్శి పి.కల్పన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారానికి రాకముందు పాద యాత్రలో మా ప్రభుత్వం అధికారానికి వస్తే మధ్యాహ్నం భోజన పథకం పనిచేస్తున్న కార్మికులకు రూ.10వేలు వేతనం ఇస్తానని వారికి కావాల్సిన జాగ్రత్తలు వారి సమస్యలు తీరుస్తానని చెప్పారు కానీ అధికారం పూర్తి కావస్తున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని మాకు వేతనం రూ.10వేలు ఇవ్వాలని, జగనన్న గోరుముద్దకు ఒక్కో పిల్లవాడికి మెనూ చార్జిలకు రూ.20లు ఇవ్వాలి, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ధర్నా అనంతరం దేశికి డీఈవోకి అర్జీలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథక కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు గురునాథం, జిల్లా కమిటీ సభ్యులు హనుమంతరావు, సుబ్బరతమ్మ, అంజమ్మ, మాణిక్యమ్మ వెంకటేశ్వరమ్మ లక్ష్మి క్రాంతి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐ అబ్దుల్ రెహమాన్‌ని కలిసిన మైనార్టీ హక్కుల పరిరక్షణ

సమితి సభ్యులు మార్కాపురం, మేజర్‌న్యూస్: మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా మార్కాపురం టౌన్ ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన షేక్ అబ్దుల్ రెహమాన్ ని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. ఎస్ఐతో కలిసిన వారిలో మార్కాపురం మైనార్టీ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మొగల్ జాబీర్ హుస్సేన్ బేగ్, జాయింట్ సెక్రటరీ షేక్ జిలాని, ట్రెజరర్ షేక్ తాజ్ హుస్సేన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ లాడిలే కబీర్, సయ్యద్ షాదా, సభ్యులు సయ్యద్ జంషీద్, మొగల్ జాకీర్, షేక్ మున్వర్, సయ్యద్ అజ్మతుల్లా, దూదేకుల మహమ్మద్ హుస్సేన్, సుబ్బు తదితరులు ఉన్నారు.



### నూతన కమీషనర్ డానియేల్ జోసఫ్‌ను కలిసిన సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు రెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: మున్సిపల్ కమిషనర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె.డానియల్ జోసఫ్‌ను కనిగిరి స్వర్గధామం అధ్యక్ష, కార్య దర్శులు, దేవకి సుబ్రహ్మణ్యం, ము త్యాల శ్రీనివాసులు రెడ్డి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తహశీల్దార్‌గా మహమ్మద్ హుస్సేన్ బాధ్యతలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల తహశీల్దార్ కేవీ ప్రసాద్ బదిలీ అయ్యారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్న తరుణంలో సీఈసీ ఆదేశాల మేరకు తహశీల్దార్ ప్రసాద్‌ని, కనిగిరి ఆర్డీఓ కార్యాలయం డీఏఓగా బదిలీ చేస్తూ ప్రభుత్వం నుంచి అధికారిక ఉత్తర్వులు అందాయి. ఆయన స్థానంలో గుంటూరు జిల్లాలో తహశీల్దార్గా పనిచేస్తున్న షేక్ మహ్మద్ హుస్సేన్‌ని నియమించారు. ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో కేబుల్ ఆపరేటర్ మృతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః కేబుల్ పనుల నిమిత్తం పల్లామల్లికి ఇరువురు కేబుల్ ఆపరేటర్లు బైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనటంతో కేబుల్ ఆపరేటర్ ఆవులమంద శ్రీనివాసరావు మృతిచెందారు. ఈ సంఘటన చీమకుర్తి మండలంలోని పల్లామల్లి కోళ్ల ఫారం,కాలువ కట్ట సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఆదివారం రాత్రి షుమారు 11 గంటల సమయంలో బండ్లమూడి గ్రామానికి చెందిన ఆవులమంద శ్రీనివాసులు మరియు చీమకుర్తి చెందిన కోటి అనే ఇరువురు కలసి కేబుల్ పనుల నిమిత్తం మోటార్‌సైకిల్‌పై పల్లామల్లి గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా, పల్లామల్లి దగ్గర ఉన్న కోళ్ల ఫారం, కాలువ కట్ట సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయిందని, ఈ విషయాన్ని మృతుడు అన్నకు ఫోన్‌ద్వారా సమాచారం అందడం వలన పిర్యాది మైనంపాడు గ్రామం నుండి వచ్చేసరికి చీమకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌లో తన అన్న ఆవులమంద శ్రీనివాసులు బలమైన గాయాలతో మృతిచెందాడని, ఈ విషయంపై మృతుడు అన్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ.ఓ.దుర్గా ప్రసాదు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## కొత్తూరులో చోరి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్తూరు వద్ద రామణ భాస్కర్ రెడ్డి ఇంట్లో చోరీ జరిగింది. వెలిగండ్ల మండలం కోటాలపల్లి గ్రామానికి చెందిన రామన భాస్కర్ రెడ్డి కనిగిరి పట్టణంలోని కొత్తూరులో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నాడు. రెండు రోజులు క్రితం బెంగుళూరు వెళ్లి సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలకొట్టి ఉన్నాయి. ఇంట్లో బీరువా పగులకొట్టి అందులో ఉన్న 10 సవర్ల బంగారు ఆభరణాలు, 1,60,000 నగదు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళ్లారు. చోరీ ఘటనపై భాస్కర్ రెడ్డి పోలీస్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాధితుని పిర్యాదు మేరకు సీఐ దాసరి వెంకటేశ్వరావు, ఎస్సై టి.త్యాగరాజు సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.ఎపిఓగా నాగరాజు ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల ఎన్.ఆర్.జి.ఎస్ ఎ.పి.ఓగా కె.నాగరాజు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తర్లపాడు నుండి ఇక్కడికి బదిలీ అయ్యారు. ఆరు నెలలు నుండి ముండ్లమూరుకు ఎ.పి.ఓ లేక పోవటంతో పనులు కుంటూ పడ్డాయి. నూతన ఎ.పి.ఓను కార్యాలయం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్‌లు కలసి ఘనంగా సన్మానించారు.

## 12 నుండి విజయవాడలో రిలే దీక్షలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యుత్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఈనెల 12 నుండి విజయవాడలో రిలే దీక్షలు చేపట్ట నున్నట్లు విద్యుత్ కార్మిక సంఘాల పోరాట కమిటీ ప్రకటించింది. సోమవారం గ్రీవెన్స్ సెల్లో జిల్లా కలెక్టర్‌కి డిమాండ్స్ నోటీసును ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి పంపామని కోరినట్లు సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు జీవి కొండారెడ్డి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జీవీ రాగయ్య తెలిపారు.

## క్రీస్తు బోధనలు ప్రజలకు తెలియచేయాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: సంఘాలలోని విశ్వాసులకు, ప్రజలందరికీ క్రీస్తును గూర్చిన బోధనలు తెలియాలని సువార్తికులు సువార్తను ప్రకటించాలని, సువార్త ప్రకటించకుంటే శ్రమ కలుగుతుందని క్రీస్తు సంఘం డైరెక్టర్ డిపి యేసయ్య అన్నారు. క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ పెద్ద దోర్నాల మండల పాస్టర్ల సమావేశం చిన్న దోర్నాలలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పాస్టర్ల సంఘం అధ్యక్షుడు పాస్టర్ బొప్పూరి ప్రభుదాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో దర్శనం యోహాను, తంగిరాల యాకోబు, గౌతమ్ చిన్న ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు బరిగల దేవయ్య, కార్యదర్శి దర్శనం సుధీర్ బాబు, ఉప కార్యదర్శి అబ్రహం నాయక్, బాబురావు, సిహెచ్ సాగర్, ఎలకపాటి ఇమ్మానుయేల్, తంగరాల సురేష్, పూర్ణకంటి చంద్ర, వై.ప్రకాష్, సింగ ఆవులయ్య, జడి లాజరస్, జెన్నపోగు జాన్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.



### సిఐ మల్లికార్జునరావును మర్యాదపూర్వకంగా కలిసిన గునుపూడి



పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన డి మల్లికార్జునరావును సోమవారం సర్కిల్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి,పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెఇయ జేశారు.అనంతరం టిడిపి నాయకులు కాటూరి చిన్నబాబు,మీగడ ఓబులరెడ్డి,షేక్ గౌస్‌బాషా,షేక్ మౌలాలి,ముల్లా బుచ్చిబాబు,బొడ్డు సుబ్బయ్యలు సిఐని మర్యాదపూర్వకంగా కలిశారు.

### తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ జియా



పొదిలి,మేజర్‌న్యూస్: పొదిలి మండల నూతన తహసిల్దార్ మహమ్మద్ జియా సోమవారం బాధ్యతలు చేపట్టారు. నూతన తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ జియాను రెవిన్యూ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మాదవరావు



కొనకనమిట్ల,మేజర్‌న్యూస్: నూతన ఎస్ఐగా కె మాధవరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు.ప్రస్థుతం ఇప్పటి వరకు ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కె బ్రహ్మనాయుడు నాగలుప్పలపాడుకు బదిలీ అయ్యారు.కనిగిరిలో ఎస్ఐగా పనిచేసిన మాదవరావు ఇక్కడ ఎస్ఐగా వచ్చారు.నూతన బాధ్యతలు తీసుకున్న ఎస్ఐని సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధ్యతలు స్వీకరించిన చీమకుర్తి తహశిల్‌దారు సుజాత



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి నూతన తహశిల్‌దారుగా జి. సుజాత సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నుండి జి. సుజాత చీమకుర్తి తహశిల్‌దారుగా బదిలీపై వచ్చారు. ఎన్నికల బదిలీలలో భాగంగా ఇప్పటి వరకు పనిచేసిన చీమకుర్తి తహశిల్‌దారు పిన్నిక మధుసూదనరావు గుంటూరు జిల్లా తాడికొండకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశిల్‌దారు జి. సుజాతకు డిప్యూటీ తహశిల్‌దారు సాయి శ్రీనివాస్, రీసర్వే డి.టి.సుభాని, ఆర్.ఐ.శివరామిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరెడ్డి, కొండారెడ్డి, వి.ఆర్.ఓ., రెవిన్యూ సిబ్బంది తదితరులు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశిల్‌దారు జి.సుజాత విలేకర్లతో మాట్లాడుతూ సహచర అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## 100 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



అద్దంకి, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ కాలనీలోని నిరుపేదలు 100 మందికి దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఆదివారం రాత్రి జరిగింది. పట్టణంలోని నర్రావారిపాలెం లో గల వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఏ ఎస్ కోటేశ్వరరావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. షెడ్యూల్ ట్రైబల్ వారి పేదరికం తొలగిపోవాలంటే వారి పిల్లలను చిన్నతనం నుంచే పనులకు పంపించకుండా చదివించాలని అప్పుడే వారు అభివృద్ధి చెందుతారని అన్నారు. అనంతరం దాత కోటేశ్వరరావును రోటరీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కోశాధికారి భువనేశ్వరి, దేవ పాలన, రఫీ, హరిబాబు, లేవీ ప్రసాద్, రామాంజనేయులు, గోపికృష్ణ, శివకృష్ణ, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**– చీమకుర్తి గురుకుల బాలికల పాఠశాలలో..**

**– ప్రిన్సిపాల్ ఏ.ఫ్లోరెన్స్**

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి మరియు ఇంటర్మీడియెట్‌లో 2024-25 విద్యాసంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఏ.ఫ్లోరెన్స్ తెలిపారు. ఈ నెల 23వ తేదిలోగా "ఆన్‌లైన్" లో రిజిష్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి నెల 10వ తేదిన నిర్వహించనున్నట్లు తెలియజేశారు. 5వ తరగతిలో 80 సీట్లు, ఇంటర్మీడియెట్‌లో ఎం.పి.సి.,బై.పి.సి.లలో 40 చొప్పున సీట్లు ఉన్నట్లు ప్రిన్సిపాల్ ఏ.ఫ్లోరెన్స్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామాలలోని రెవిన్యూ సమస్యలు పరిష్కా రానికి కృషి చేస్తానని తహసీల్దార్ జె.మధు బాబు అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ముండ్లమూరు తహసీల్దార్‌గా జె. మధుబాబు సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన పల్నాడు జిల్లా నూజెండ్ల నుండి బదిలీ అయ్యారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న మహమ్మద్ నయీమ్ నూజెండ్ల కు బదిలీ అయ్యారు. నూతన తహసీల్దార్‌ను సిబ్బంది కలసి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### నూతన తహసిల్దార్‌గా శివరామకృష్ణ ప్రసాద్ బాధ్యతలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలం రెవెన్యూ తాసిల్దార్‌గా ఉమ్మడి నెల్లూరు జిల్లా నుండి త్రిపురాంతకం రెవెన్యూ తాసిల్దార్‌గా శివరామకృష్ణ ప్రసాద్ నూతనంగా ఉద్యోగ బాధ్యతలు సోమవారం చేపట్టారు. త్రిపురాంతకం తహసిల్దార్ కిరణ్‌ను బాపట్ల తాసిల్దార్గా బదిలీపై వెళ్లారు. తనను కలిసిన సందర్భంగా తాసిల్దార్ శివరామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి తమ వంతు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తామని అందుకు మండల ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

## 'స్పందన' అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'స్పందన' కార్యక్రమంలో వచ్చే అర్జీలపై వెంటనే స్పందించి, అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు జరిగిన 'స్పందన' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్‌లతో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా దినేష్ కుమార్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్‌లో ప్రస్తావించిన వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, ఝాన్సీ లక్ష్మి, జిల్లా పరిషత్ సిఈఓ జాలి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీ వాహనాన్ని పరిశీలించిన జేసీ గోపాలకృష్ణ



ఒంగోలు, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా కొత్త జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోపాల కృష్ణ రోణంకి తనిఖీల లో కొత్తవరబడి సృష్టిం చారు. సిబ్బంది ఎవరికీ సమాచారం ఇవ్వ కుండా రేషన్ పంపిణీ చేసే వాహనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఒంగోలు నగరంలోని ప్రకాశం కాలనీలో పంపిణీ చేస్తున్న మొబైల్ వాహనం నెంబర్ 81001 ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాకు వివరాలు జారీ విధానం పరిశీలించారు. అక్కడ ఉన్న రేషన్ కార్డుదారులతో నేరుగా మాట్లాడుతూ మొబైల్ వాహనదారు పంపిణీ విధానం ఎలా ఉంది, సక్రమంగా మొత్తం కోటా ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

రేషన్ పంపిణీ అత్యంత వేగవంతంగాను పారదర్శకంగానూ పూర్తి చేయాలి అని మొబైల్ వాహనదారును ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని, ఏ విధమైన అక్రమాలు దృష్టికి వచ్చిన తీవ్ర చర్యలు ఉంటాయని తెలియజేశారు.

# ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి విజేతలకు బహుమతులు





బాపట్ల మేజర్‌న్యూస్:క్రీడాకారులు బాపట్ల జిల్లా కీర్తిని మరింత ఇనుమడింప చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి ముగింపు కార్యక్రమం సోమ వారం స్థానిక బాపట్ల ఉన్నత పాఠశాల మైదా నంలో జరిగింది. గడిచిన మూడు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలలో విజేతలైన వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా షీల్డ్ లు, పతకాలు అందజేశారు. క్రీడారంగంలో పట్టుదలతోనే విజయాలు సాధ్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. క్రీడలను ప్రోత్సహించడానికి ఆడదాం ఆంధ్ర కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదన్నారు. ఒక లక్ష 39,676 మంది ఆడుదాం ఆంధ్ర క్రీడలలో పాల్గొన్నారని వివరిం చారు. గ్రామ సచివాలయాల నుంచి క్రీడాకా రుల ఎంపిక ప్రక్రియ, బృందాల ఏర్పాటు, క్రీడా సామాగ్రి సేకరణ ప్రక్రియలో జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేసిందని ప్రత్యేకంగా అభినందిం చారు. ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలలో విజేతల కు జిల్లా కలెక్టర్, జిల్లా సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. కోకో క్రీడలో బాలుర విభాగంలో ప్రథమ బహుమతి జె.పంగు లూరు జట్టు సాధించగా, ద్వితీయ బహుమతి బాపట్ల జట్టుకు, తృతీయ బహుమతి బాపట్ల మండలం యాజలి జట్టు కైవసం చేసుకుంది. కోకో క్రీడ బాలికల విభాగంలో ప్రథమ బహుమతి బాపట్ల, ద్వితీయ బహుమతి పర్చూరు జట్లు సొంతం చేసుకున్నాయి. కబడ్డీ క్రీడ బాలుర విభాగంలో పర్చూరు జట్టు ప్రథమం, బాపట్ల జట్టు ద్వితీయ స్థానం, చీరాల జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. కబడ్డీ క్రీడ బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో బాపట్ల, ద్వితీయ స్థానంలో వేమూరు, తృతీయ స్థానంలో అద్దంకి జట్లు నిలిచాయి. వాలీబాల్ క్రీడ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి బాపట్ల జట్టు, ద్వితీయ బహుమతి చీరాల జట్టు, తృతీయం రేపల్లె జట్టు సొంతం చేసుకున్నాయి. వాలీబాల్ క్రీడ బాలికల విభాగంలో రేపల్లె జట్టు ప్రథమ స్థానంలో, బాపట్ల జట్టు ద్వితీయ స్థానంలో, అద్దంకి జట్టు తృతీయ స్థానంలో నిలిచాయి. క్రికెట్ క్రీడలో చీరాల జట్టు ప్రథమ స్థానం సొంతం చేసుకుంది. బ్యాడ్మింటన్ క్రీడలో పర్చూరు జట్టు ప్రథమ స్థానంలో చీరాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు అందు కున్నాయి. ఈ కార్యక్రమంలో క్రీడా ప్రాధికార సంస్థ చీఫ్ కోచ్ కె పాల్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రామ చంద్రారెడ్డి, బ్రాండ్ అంబాసిడర్ శివ నాగిరెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## గెలిపించండి....మీ రుణం తీర్చుకుంటా

**ఒంగోలు నియోజకవర్గాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతా**

**పాదర్తి, గుండమాల పంచాయతీల్లో 'జనం కోసం జనార్ధన్'**

**ఇంటింటికి 'బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంట్' కరపత్రాలు పంపిణీ**







కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : నన్ను గెలిపించండి, మీ రుణం తీర్చుకుంటానని మాజీ శాసన సభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ ప్రజలను కోరారు. ఎన్నడూ లేని విధంగా ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. జనం కోసం జనార్ధన్ బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని పాదర్తి గ్రామం, గుండమాల పంచాయతీలోని పిన్నివారి పాలెం గ్రామాల్లో నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కర పత్రాలను అందజేశారు. టిడిపిని గెలిపించాలని కోరారు. టిడిపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. ఒంగోలు మళ్లీ అభివృద్ధి చెందాలన్నా టిడిపిని గెలిపించుకో వాలని దామచర్ల సూచించారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డి, మూగ పోలరాజు, మేకల జక్రయ్య, గ్యానం సుబ్బారావు, దాసరి పోలయ్య, జంపాణి రామచంద్ర గౌడ్, బాలగాని నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్చూరులో తిరుగులేని శక్తిగా ఎమ్మెల్యే ఏలూరి

**అక్రమాలకు అరాచకాలకు అడ్రస్‌గా వైసిపి నేత**

**మచ్చలేని నాయకుడు మా ఏలూరి**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ కార్యనిర్వహ కార్యదర్శి షేక్ జమాలుద్దీన్, కారంచేడు మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం**



పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రశాంతంగా ఉన్న పర్చూరులో అలజడలు అరాచకాలు సృష్టించినా, ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుదేనని, నియోజకవర్గంలో ఆమంచి కుట్రలు సాగవని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ జమాలుద్దీన్, కారంచేడు మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం లు అన్నారు. సోమవారం పర్చూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మైనారిటీ నాయకులతో కలిసి వారు విలేకరులు సమావేశం ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బలమైన నేతగా ప్రజాధరణ కలిగిన ఎమ్మెల్యే ఏలూరిని రాజకీయంగా ఎదురుకోలేక వైసిపి ప్రభుత్వ పెద్దలు కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత 12 ఏళ్లుగా పర్చూరు నియోజకవర్గ ప్రశాంత వాతావరణంలో అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. ఏడాదికాలంగా వైసిపి ఇన్చార్జిగా వచ్చిన ఆమంచి కృష్ణమోహన్ ఆగడాలకు అద్దు అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు.అందిన కాడికి దోచు కుంటూ...ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ భయానక వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక మైనింగ్ రేషన్ బియ్యం దోపిడీతో అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దొంగ ఓట్ల పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి గ్రామాలలో అలజడి సృష్టిస్తున్నారన్నారు. ప్రశాంతంగా ఉన్న పర్చూరు పల్లెలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజకీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమం ఊపిరిగా పనిచేస్తున్న ఎమ్మెల్యే ఏలూరిపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. అధికారం కోసం దమ్ముంటే రాజకీయంగా పోటీ పడాలే తప్ప అక్రమ కేసులు బనా యించడం ఏమిటని ప్రశ్నించారు. ఏలూరి ప్రతిష్టను దిగజార్చేందుకు ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఏలూరి అంటే ఒక భరోసా ఒక నమ్మకం అలాంటి వ్యక్తిపై నిందలు మోపి అక్రమ కేసులు బనాయిస్తే నమ్మే ప్రజలు ఎవరూ లేరన్నారు. ఆయన మంచితనం ఆప్యాయతే ఆయనకు శ్రీరామరక్ష అన్నారు. రౌడీలతో వచ్చి గ్రానైట్ ఫ్యాక్టరీలలో దాడులు చేసేందుకు వచ్చిన అధికారులను నిలదీయడం ఆయన చేసిన తప్పా అని ప్రశ్నించారు. ఒక ఎమ్మెల్యేగా ఒక ప్రజాప్రతినిధిగా ప్రశ్నించే హక్కు ఉందన్నారు. శాంతియుత పద్ధతిలో అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పై రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.ఒక విద్యావంతుడుగా ఉద్యోగిగా సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిగా చంద్రబాబు సన్నిహి తుడిగా పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఏలూరి రాజకీయంగా ఎదుర్కోలేక రౌడీ మూకలు నేరచరిత కలిగిన వ్యక్తులతో కుట్రలకు పాల్పడ్డారన్నారు. దీనికి సీఎం జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహించాలన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే ఎమ్మెల్యే ఏలూరిపై కుట్రలకు ఆజ్యం పోసారని ప్రజల ఆశీస్సులు ఉన్నంతకాలం ఎమ్మెల్యే ఏలూరిని ఎవరు ఏమి చేయలేరన్నారు.ఎన్ని కుట్రలు చేసిన మచ్చలేని నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అఖండ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమన్నారు. పర్చూరు గడ్డపై ఏలూరి అఖండ మెజారిటీతో విజయం సాధించి పసుపు జెండాను ఎగరవేస్తారన్నారు. ఎమ్మెల్యే ఏలూరి ఎదుగుదలను అడ్డుకోవడం అసాధ్యం అన్నారు.అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. ఎమ్మెల్యే ఏలూరికి అండగా పర్చూరు ప్రజలు ఉన్నంతకాలం ఆయన ఎవరు ఏమి చేయలేరు అన్నారు. రౌడీయిజం అరాచకం పర్చూరు నియోజక వర్గంలో చెల్లదన్నారు. అక్రమ కేసులు బనాయించిన అధికారులు క్షమాపణలు చెప్పి కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి అధికారి రానున్న రోజుల్లో సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. అత్యుత్సాహం ప్రదర్శించి అబాసపాలు చేయాలని చూసినా అధికారులకు కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. ఎప్పటికైనా న్యాయం గెలుస్తుందని అంతమ విజయం న్యాయనిదేనన్నారు. ఈ సమావేశంలో పర్చూరు మండల అధ్యక్షుడు షేక్ శంషుద్దీన్, మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు హుస్సేన్ , రఫీ, గౌస్, మస్తాన్వలి, ఫారూఖ్, సుభాని, షేక్ అక్రమ్, మహమ్మద్ ఇషాక్, గంజం అల్పాస్, షేక్ మౌలాలి, రెహమాన్, షేక్ కరీముల్లా పాల్గొన్నారు.

## టీడీపిలో 23 కుటుంబాలు చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: టీడీపి గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపి ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. వెలిగండ్ల మండలం పి.రాళ్ళపల్లికి చెందిన 23 కుటుంబాలు వైసీపిని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఉగ్ర నరసింహారెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ వైసీపి పాలనలో అరాచకాలు అక్రమాలు తప్పా అభివృద్ధి జరిగింది సూన్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపి అధికారంలోకి రాక పోతే రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకొనిపోయి రాష్ట్రం దివాళా తీస్తుందని చెప్పారు. టీడీపితోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంటింటికి కుళాయి, ట్రిపుల్ ఐటీ, నిమ్జ్, వెలిగొండ ప్రాజెక్టు, రైల్వే నిర్మాణం పనులు పూర్తి చేయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఏమ్ వెంకటరెడ్డి, నాయకులు శ్యామల కాశిరెడ్డి, దొడ్డా వెంకటసుబ్బారెడ్డి, కె.ఇంద్రభూపాల్ రెడ్డి, గోనా ప్రతాప్ కాశయ్య, భాస్కరెడ్డి తదితరులు ఉన్నారు.

## కుష్టువ్యాధి ని ప్రాథమిక దశలో గుర్తిస్తే అంగ వైకల్యం రాకుండా నివారించవచ్చు



బాపట్ల, మేజర్‌న్యూస్: స్టేట్ లెప్రసీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ అమర్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి స్పర్శ, లెప్రసీ కేసు డిటెక్షన్ కాంపెయిన్ కార్యక్రమాలను పరిశీలించారు. అమర్తలూరు, మూల్పూరు. మోపర్రు, పెరవలి, ఇంటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు సిబ్బంది కి స్పర్శ మరియు ఎల్ సి డి సి కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. లెప్రసీ రికార్డ్ను ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్ సీ వీ రమాదేవి,న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాధిక్, డీ పీ ఎమ్ ఓ లు సుబ్బరాజు, బాబూరావు, రత్నబాబు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్దపులివర్రు పంచాయితీ గుత్తావారిపాలెం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం గ్రామస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు.గత 6 సంవత్సరాలుగా స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్విరామంగా జరిపిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. పూజలో జంపని మణిశ్రీకాంత్-శ్రీ పావని,వాకా నాగరాజు-లావణ్య, చాట్రగడ్డ నాగబాబు-రేవతి,కొనకాల గోపి హరినాథ్-హారిక దంపతులు పాల్గొన్నారు.ఈ పూజా కార్యక్రమాలను జంపని వీరయ్య,పె సర్లంక శ్రీనివాసరావు,మేకల శ్రీనివాసరావు,పమిడి ముక్కల కోటేశ్వరరావు శివదుర్గాప్రసాద్ తదితరులు పర్యవేక్షించారు.

# రాక్షస ప్రభుత్వానికి చరమగీతం పాడాలి: మాజీ మంత్రి ఆనందబాబు



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్రంలో పాలన చేస్తున్నా అరాచక ప్రభుత్వానికి 60 రోజుల్లో ప్రజలు చరమగీతం పాడేందుకు ఎదురుచూస్తున్నారని రాష్ట్ర మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ ప్యో లిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద బాబు అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆవరణలో గ్రామ పార్టీ అధ్యక్షులు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆనందబాబు మాట్లాడుతూ వైసిపి రాక్షస ప్రభుత్వానికి ఎదురొడ్డి ధైర్యంగా నిలిచిన గ్రామ టిడిపి కార్యకర్తలు అభినందనీయులన్నారు.టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా రూపొందించిన "భట్టిప్రోలు గ్రామ అభివృద్ధి నగ్నసత్యాల కరదీపిక" పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆనందబాబు ఆవిష్కరించారు.గ్రామ అభివృద్ధిలో సాయిబాబా తనదైన ముద్ర వేసుకున్నారని వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలను బెదరకుండా కార్యకర్తలకు అండగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు.రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని,ఇదే స్ఫూర్తితో సమిష్టిగా పార్టీని అధికారంలోకి తీసుకువ చ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భవిష్య త్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆడబిడ్డ నిధి,తల్లికి వందనం,దీపం పథకం, ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రూ 20వేలు రైతుకు ఆర్థిక సహాయం,యువగళం కింద నెలకురూ 3వేల రూపాయలు అందించే పథకం,బీసీలకు రక్షణ చట్టం,పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంప న్నులుగా మార్చే కార్యక్రమాలను,చేపట్టనున్నట్లు తెలి పారు.వైసిపి పాలనలో జరిగిన అన్యాయాలు, అరాచ కాలకు రెండింతలు బదులు తీర్చుకుంటామ ని, అధి కార పార్టీ,అరాచకాలకు అండగా నిలిచిన అధికా రులను కూడా వదిలిపెట్టేది లేదని ఆనందబాబు తేల్చి చెప్పారు.వైసిపి నాయకులు మా కార్యకర్తలకు సినిమా ట్రయల్ మాత్రమే చూపించారని, తెలుగు దేశం అధికారం చేపట్టిన తరువాత వైఎస్సార్సీపీ నాయ కులకు వారికి వత్తాసు పలికిన అధికారులకు హెచ్చరిం చారు. ఈ కార్య క్రమం లో నాయకులు వాకా శేషుబాబు, బట్టు మల్లికా ర్జున రావు,యడ్ల జయశీలరావు,కనపర్తి సుందర రావు, జం గం శాంసన్,గొట్టిముక్కల లేలిన్, కంభం సుధీర్, పద్మజ,ఇర్ఫాన్ బేగ్, ఇంతియాజ్,ఆదిన బసవపు న్నయ్య,పూరేటి మాణిక్యరావు,డొక్కు శ్రీనివా సరావు తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమాను లుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తుల వారికి ఆర్థిక సాయం చేద్దాం: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: విశ్వకర్మ యోజన ద్వారా పేదలైన వారికి ఆర్థిక చేయూత నందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. విశ్వకర్మ యోజనపై మునిసిపల్ కమిషనర్లతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు.చేతి వృత్తులను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం విశ్వకర్మ యోజనను అమలు చేస్తుందన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న చేతి వృత్తుల వారి ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందన్నారు. జిల్లాలోని బాపట్ల, చీరాల, అద్దంకి, రేపల్లె పట్టణాల నుంచి 422 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఎంపిక చేసిన 8 రంగాలలో వచ్చిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించిన తదుపరి అర్హుల వివరాలను ప్రభుత్వానికి పంపాలన్నారు. సంప్రదాయ వృత్తులను ఆదుకోవడానికి ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఒక లక్ష రుణాలను పంపిణీ చేస్తుందన్నారు. అద్దంకి నుంచి 69 దరఖాస్తులు రాగా, బాపట్ల నుంచి 118 దరఖాస్తులు వచ్చాయన్నారు. చీరాల నుంచి 166 దరఖాస్తు రాగా మిగిలినవి రేపల్లె మున్సిపాలిటీ నుంచి వచ్చాయని వివరించారు. ప్రాథమికంగా ధ్రువపత్రాలను పరిశీలించి రెండు రోజుల్లో నివేదిక పంపాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బిసి కార్పొరేషన్ కార్యానిర్వాహక సంచాలకులు కె.అర్జున్ నాయక్, పరిశ్రమల శాఖ జిఎం రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వైద్యశాల సిబ్బందికి అవగాహన సదస్సు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 35 వ రహదారి భద్రత వారోత్సవాలు లో భాగంగా బాపట్ల జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బాపట్ల నందు సిబ్బందికి గుడ్ సమారిటన్ మీద అవగాహనా సదస్సును నిర్వహించారు .ఈ అవగాహనా సదస్సు లో మోటార్ వాహన తనిఖీ అధికారి డి బి వి రంగారావు మాట్లాడుతూ మంచి సహాయకుడు (గుడ్ సమారిటన్)గ రహదారి ప్రమాద బాధితులకు సహాయం అందించుదాం- ప్రాణాలు కాపాడుదాం అవగాహనా సదస్సును నిర్వహించారు. రోడ్ ప్రమాదం జరిగిన మొదటి గంట (గోల్డెన్ హౌర్) లోపు బాధితులకు సరైన వైద్య చిటీచ అంధిచితే ప్రాణాలు కాపాడవచ్చు.
గుడ్ సమారిటన్: రహదారి ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులకు నిస్వార్థంగా స్వచ్చందంగా సహాయం అంధిచి దగ్గరలోని హాస్పిటల్ కు చేర్చువారు మోటార్ వేహికల్స్ ఆక్ట్ 1988 లోని సెక్షన్ 134 ఏ, సీఎంవి రూల్స్ 168 & 169 ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ గుడ్ సమారిటన్ లకు కలిపించబడింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయమ్మ,డిస్ట్రిక్ట్ మెడికల్, హెల్త్ ఆఫీసర్, డాక్టర్ కె.సిద్ధార్థ సూపరింటెండెంట్, ఫామిలీ డాక్టర్ ప్రొగ్రమ్మె నోడల్ అధికారి, మోటార్ వాహన తనిఖీ అధికారి డి బి వి రంగారావు, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పి.అంకమ్మ, కిషోర్ బాబు పాల్గొన్నారు.

## ఏ1 గ్లోబల్ కళాశాల నూతన డైరెక్టర్‌గా మీర్జా మహమ్మద్ మసూద్ అలీభేగ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలకు నూతన డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం.షంషిర్ అలీభేగ్ కుమారుడు మీర్జా మహమ్మద్ మసూద్ అలీ భేగ్ పరిచయ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ అధ్యక్షతన సోమవారం స్థానిక ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ మాట్లాడుతూ మసూద్ సత్ప్రవర్తన, క్రమశిక్షణ, ఉన్నత భావాలకు, నైతిక విలువలతో పెరిగారని, అంతే కాకుండా లండన్‌లో ఉన్నత విద్యను పూర్తి చేసుకుని రావడం, అలాగే వెంటనే కళాశాలకు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం శుభ పరిణామమని కొనియాడారు. పురోగమనంలో ప్రయాణిస్తున్న కళాశాల మసూద్ రాకతో మరింత పురోభివృద్ధితో, అత్యుత్తమ ప్రమాణాలతో ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉందని ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు.కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషిర్ అలీ భేగ్ మాట్లాడుతూ వెనుక బడిన పశ్చిమ ప్రాంతంలో విద్యా రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు నాడు స్థాపించిన కళాశాల ఎన్నో మైళ్ళు దాటి ఉన్నత స్థితికి చేరుకుందని అన్నారు. కళాశాల అభివృద్ధిలో ప్రిన్సిపాల్, ఫ్యాకల్టీ, సిబ్బంది సేవలు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. నూతన డైరెక్టర్ మసూద్‌కు సహాయ సహకారాలు అందించాలని డాక్టర్ ఎం.షంషిర్ అలీభేగ్ సిబ్బందిని కోరారు. నూతన డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ముహమ్మద్ మసూద్ అలీ భేగ్ మాట్లాడుతూ డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించిన తండ్రి అలీ భేగ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి కళాశాలను తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తానని, అందుకు మీ సహకారం ఎంతైనా అవసరం అని అన్నారు. ఉన్నత విలువలతో, అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో కళాశాల పేరు ప్రతిష్టలు పెంపొందించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది నూతన డైరెక్టర్ మసూద్‌కు అభనందనలు తెలిపారు.

## ఎస్సైగా వి.సాంబశివయ్య బాధ్యతలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు వి.సాంబ శివయ్య స్వీకరించారు. సాంబశివయ్య కొండేపి నియోజకవర్గంలోని పొన్నలూరు పోలీస్ స్టేషన్ నుండి సోమవారం త్రిపురాంతకం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. త్రిపురాంతకంలో పనిచేయుచున్న బి సుదర్శన్ నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్కు బదిలీపై వెళ్లారు. సాంబశివయ్య తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## నేడు మండల టిడిపి ఆత్మీయ సమావేశం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: నేడు మంగళవారం ఉదయం మండల టిడిపి కార్యా లయంలో మండల తెలుగుదేశం అనుబంధ సంఘాలు నాయకుల కార్య కర్తల ఆత్మీయ సమావేశం జరుగునని సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, నియోజ కవర్గ ఇంచార్జి డాక్టర్ ముక్కు ఉగ్రన రసింహారెడ్డి హాజరవుతున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లా డుతూ ముఖ్యసమావేశం ఆత్మీయ సమావేశం కావున మండ లంలోని రాష్ట్ర, జిల్లా, మండల అనుబంధ సంఘా ల కమిటీ నాయకులు, గ్రామ కమిటీ కార్య వర్గ నాయకులు మండల తెలుగు దేశం నాయకులు అభిమానులు కార్య కర్తలు పాల్గొనాలని తెలుగుదేశం ఆత్మీ య సమావేశాన్ని విజయవంతం చేయాలని వెంగయ్య టిడిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు.

## దుప్పట్లు పంపిణీ

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం తాలింఖాన, శృంగార పురం 16వ వార్డు నందు హైకోర్టు లాయర్ కోన విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెన్షన్ దారులకు వార్డు ఇంచార్జ్, సచివాలయం కన్వీనర్, వైఎస్ఆర్సిపి పట్టణ జనరల్ సెక్రెటరీ సాంబ చెన్నకేశవ నాయుడు చేతుల మీదగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, 16వ వార్డు మహిళా నాయకురాలు జాలమ్మ గూడెం శెట్టి, ఇనగలూరి మాల్యాద్రి, తన్నీరు అంకమ్మరావు, 15 వార్డు వాలంటరీ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.